Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 360 మేడ్చల్ మల్కాజ్‌గిరి 19 జనవరి 2024 శుక్రవారం పేజీలు : 4

## ఈశాన్యంపై మోదీ నిర్లక్ష్యం

న్యూఢిల్లీ/కోహిమా : ఈశాన్య భారతాన్ని ఏదో ఉద్ధరిస్తున్నట్లు ప్రధాని మోదీ గొప్పలు చెబుతుంటారని.. నిజానికి ఈ ప్రాంతాన్ని ఆయన పూర్తిగా నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ప్రధా నంగా నాగాలాండ్‌లో మౌలిక వసతుల అభివృద్ధే లేదని ఆక్షేపించారు. ఒకసారి వచ్చి ఈ రోడ్లపై తిరగాలని స వాల్ విసిరారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో భాగంగా ఆయన ఓ సభలో ప్రసంగించారు. గతుకుల రోడ్లు, అరకొరగా కరెంటు సదుపాయం, వైద్య వసతులు లేమిని విమర్శించారు. 'నాగాలాండ్ ప్రజలను ఈ చెత్త రోడ్లపై తిరగమనడం అన్యాయం. వారిని మోసగించడ మే! ఇలాంటి రోడ్లపై యువతకు సానుకూల భవిష్యత్ అందించగలమని ఎలా ఆశిస్తాం? నాగాలాండ్, మణిపూ ర్, అసోం ప్రజలపై యావద్దేశం దృష్టి సారించేలా చేసేందుకే భారత్ జోడో న్యాయ్ యాత్ర చేపట్టాను' అని ధ్వజమెత్తారు.







# దావోస్‌లో అదానీతో రేవంత్ అలయ్ బలయ్

## సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ చురకలు

మహబూబ్ నగర్ : కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో గురువారం నాడు పాల్గొన్నారు. బీజేపీ నేత బండి సంజయ్ కాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు అదానీ దోచిన డబ్బులు ప్రధాని మోదీ, బీజేపీకి వెళతాయని రేవంత్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు దావోస్‌లో అదానీతో సీఎం రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ తీసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయాలు చేస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. అధికారంలో లేని సమయంలో అదానీ దేశానికి శత్రువు అయ్యారు. ఇప్పుడు అదే అదానీతో ఎందుకు పనిచేస్తుందో చెప్పాలని కేటీఆర్ నిలదీశారు. బీజేపీ ఆదేశాలతో అదానీతో రేవంత్ రెడ్డి కలిసి పని చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని కేటీఆర్ తెలిపారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా తమ వల్ల కాదని కాంగ్రెస్ పార్టీ చేతులు ఎత్తేసిందని విమర్శించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి గల కారణం చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పుకోకపోవడం అని కేటీఆర్ అన్నారు. లోక్ సభ ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలని శ్రేణులను కేటీఆర్ కోరారు. పార్టీలో అన్నిస్థాయిల్లో కమిటీలను వేస్తామని తెలిపారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు కార్యక్రమాల రూపకల్పన జరుగుతుందని వివరించారు. ఎన్నికల్లో గెలిచిన సమయంలో పొంగిపోలేదు.. ఓడిపోతే కుంగిపోము అని మాజీమంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు.

**ఆ ఎన్నికలను ఎదుర్కునేందుకు సంసిద్ధంగా ఉండాలి :** ఈ ఏడాదిలో వరుసగా వివిధ ఎన్నికలు ఉన్నాయని.. వీటిని ఎదుర్కోవడం కోసం పార్టీ సంసిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ ఎమ్మెల్సీలతో సమావేశం అయిన ఆయన.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు అవకాశాలు బలంగా ఉన్నాయని నమ్మకం వెలిబుచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీలు విస్తృతంగా పని చేయాలని కోరారు. జిల్లా కేంద్రంగా పార్టీ కార్యక్రమాలను మరింత యాక్టివేట్ చేస్తామన్నారు. త్వరలోనే మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలతో సమావేశం ఉంటుందని.. అందులోనే శాసన మండలి పార్టీ నేతను ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల అమలు కోసం శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఒత్తిడి కొనసాగిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్‌కు గుర్తు చేస్తామన్నారు. హామీలను తప్పించుకునే ప్రయత్నం చేస్తే.. అసెంబ్లీలో ఉన్న బలమైన ప్రతిపక్షాలు శాసనసభ వేదికగా ప్రశ్నిస్తాయని హెచ్చరిం చారు. శాసనమండలి సభ్యులు పార్టీకి కళ్లు, చెవుల మాదిరిగా పని చేయాలని అన్నారు. శాసనమండలి సభ్యులు తమ నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకోవాలన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పోలీట్ బ్యూరో వరకు పునర్వ్యవస్థీకరించాలని పార్టీ అధ్యక్షులు భావిస్తున్నారని చెప్పారు. చురుకైన నాయకులు, కార్యకర్తల సేవలను పార్టీ ఉపయోగించుకుంటుందని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

## నామినేషన్ వేయని ప్రతిపక్షాలు..



# ఇద్దరి ఎన్నిక ఏకగ్రీవం!

హైదరాబాద్: తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసింది. రెండు స్థానాల కోసం ఇద్దరు అభ్యర్థులు(కాంగ్రెస్) నుంచి మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ఇక, ఎవరూ నామినేషన్లు వేయకపోవడంతో బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది. వివరాల ప్రకారం.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. నామినేషన్ దాఖలుకు నేడు ఆఖరి రోజు కావడంతో కాంగ్రెస్ అభ్యర్థులు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇదిలా ఉండగా.. ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయలేదు. దీంతో, వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. మరోవైపు.. రేపు నామినేషన్ల పరిశీలన కొనసాగనుంది. ఈనెల 22వ తేదీ వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంది. అదే రోజున మధ్యాహ్నం మూడు గంటలకు అభ్యర్థుల ఎన్నికపై ప్రకటన వెలువడనుంది.

### కాంగ్రెస్ అభ్యర్థుల బయోడేటా

1. పేరు : బల్మూరి వెంకట్/బల్మూరి వెంకట నర్సింగరావు
తండ్రి: మదన్‌మోహన్‌రావు
పుట్టిన తేదీ : నవంబర్ 2, 1992
విద్యార్హత: ఎంబీబీఎస్
పుట్టిన ఊరు: తారుపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా
కులం: ఓసీ (వెలమ)

2. పేరు: బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్
తండ్రి: బి.గంగాధర్ గౌడ్
పుట్టిన తేదీ: ఫిబ్రవరి 24, 1966
విద్యార్హత: బీకామ్
పుట్టిన ఊరు: రహత్‌నగర్,
భీంగల్ మండలం, నిజామాబాద్ జిల్లా
కులం: బీసీ (గౌడ)



## ఎక్కడ అన్యాయం జరిగినా ఫోన్ చేయండి

## భుజం కలిపి పోరాటం చేస్తా : హరీశ్‌రావు

గజ్వేల్ : బీఆర్ఎస్ శ్రేణులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఫోన్ చేయాలని.. మీ వద్దకే వచ్చి భుజం కలిపి పోరాటం చేస్తానని మాజీ మంత్రి హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. గజ్వేల్‌లో బీఆర్ఎస్ పార్టీ కృతజ్ఞతా సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ ప్రజల కోసం నా తలుపులు 24 గంటల పాటు తెరిచే ఉంటాయన్నారు. పోరాటాలు మనకు కొత్త కాదని.. నేను అరెస్టు కానీ పోలీస్ స్టేషనే తెలంగాణలో లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో హైదరాబాద్‌లో నన్నుపెట్టని పోలీస్ స్టేషన్ ఏదీ లేదని చెప్పారు. పోలీస్ స్టేషన్లు, ఉద్యమాలు పోరాటాలు కాదని స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో అరెస్టయి.. మెదక్ జైల్లో నాలుగు రోజుల పాటు ఉన్నానన్నారు. ధైర్యంగా ఉండాలని.. బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ మంజూరు చేసిన పనులను ఆపడం ఇదెక్కడి పద్ధతని ప్రశ్నించారు.

**ప్రజలే తిరగబడుతారు జాగ్రత్త.. :** చేతనైతే కేసీఆర్ చేసిన పనులకంటే ఎక్కువ చేయాలని.. ఎక్కువ అభివృద్ధి చేయాలని కాంగ్రెస్‌కు హితవు పలికారు. గజ్వేల్లో కేసీఆర్ మంజూరు చేసిన పనులు ఆపితే.. గజ్వేల్ ప్రజలు తిరగబడుతారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఊళ్లల్లో నాట్లు తక్కువ పడుతున్నాయని.. నీళ్లు.. కరెంట్ ఇస్తరో లేదో అని అనుమానం పడుతున్నారన్నారు. పోయిన యాసంగితో పోల్చితే ఈసారి పంట సాగు తగ్గుతుందని.. ఆ వివరాలు ప్రజల ముందుపెట్టాలన్నారు. రైతుల్లో విశ్వాసం పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.




సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పీ.జయమ్మ (బీఆర్ఎస్ పార్టీ)పై అవిశ్వాసం పెట్టాలని కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మొత్తం 26 మంది కౌన్సిలర్లలో 24 మంది ఈ అవిశ్వాసానికి మద్దతు తెలిపారు. కౌన్సిలర్‌గా కొనసాగుతున్న జయమ్మ కుమారుడి తీరుపై విసుగెత్తి.. కౌన్సిలర్లు ఈ అవిశ్వాసం పెట్టారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బల్దియాపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలనే అధికార పార్టీ భావిస్తోంది. ఇప్పటికే ఆ దిశగా పావులు కదుపుతోందని సమాచారం. మరోవైపు.. ఇటీవల బీజేపీ నుంచి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న ఓ కౌన్సిలర్ భర్త.. తన భార్యను బల్దియా పీఠంపై కూర్చోబెట్టాలని అనుకుంటున్నట్టు వార్తలొస్తున్నాయి.

ఆ ఉద్దేశంతోనే ఆయన అసంతృప్త కౌన్సిలర్లతో కొన్నిసార్లు మంతనాలు జరిపి.. తనవైపుకు తిప్పుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. మరికొందరు కౌన్సిలర్లు కూడా.. ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా.. గతేడాది ప్రారంభం నుంచే సదాశివపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల అసమ్మతి రాగం ఊపందుకుంది. మున్సిపల్ చైర్‌పర్సన్‌ను ఎలాగైనా గద్దె దింపాలన్న ఉద్దేశంతో అసంతృప్తి కౌన్సిలర్లు తమ ప్రయత్నాల్ని మొదలుపెట్టారు.






# 'రుణమాఫీ'పై గురి

## ఇచ్చిన హామీ ప్రకారం ఒకే విడతలో రైతు రుణమాఫీ!

హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలోకి రాగానే రూ. 2 లక్ష రైతు రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీంతో కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించింది. దీంతో అన్నదాతల రుణాలు మాఫీ చేయడంపై రేవంత్ సర్కార్ దృష్టి పెట్టింది. అన్నదాతలపై వడ్డీ భారం లేకుండా రుణ మాఫీ చేయాలనీ యోచిస్తోంది. రైతు రుణ మాఫీ ఒకేసారి చేయాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పలు దఫాలుగా రుణ మాఫీ చేసినా.. అందరు రైతులకు రుణ మాఫీ కాలేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి చేస్తే ఎలా ఉంటుందని అధికారులను అడిగి తెలుసుకోటోంది. 2003 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకేసారి రుణ మాఫీ చేసింది. ఇప్పుడు కూడా అదే పద్ధతి పాటించాలని హస్తం పార్టీ భావిస్తోంది. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా ఒకేసారి సాధ్యం కాకుంటే రెండు విడతల్లో రుణ మాఫీ చేయాలని యోచిస్తోంది. రైతు రుణ మాఫీకి సంబంధించి రాష్ట్ర స్థాయి బ్యాంకర్లతో రాష్ట్ర సర్కార్ చర్చలు జరుపుతోంది. రైతులకు రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలు దాదాపు రూ. 25 వేల కోట్ల నుంచి 28 వేల కోట్ల మేర ఉంటాయని ఒక అంచనాకు వచ్చారు. ఇందులో రూ. లక్ష వరకు ఉన్న పంట రుణాలే 80 శాతం ఉన్నట్లు సమాచారం. దఫా, దఫాలుగా రుణ మాఫీ చేస్తే రైతలుపై వడ్డీ భారం పడే అవకాశం ఉందని.. అందుకే ఒకేసారి లేకుంటే రెండు విడతల్లో అన్నదాతల రుణాలు మాఫీ చేయాలని సర్కార్ భావిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో కొందరి రైతుల రుణాలు మాఫీ చేసినా.. పలు విడుతల్లో చేయడంతో వడ్డీ భారం పడింది. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రుణ మాఫీ చేయడం కష్టంగా మారింది. అందుకే ప్రభుత్వం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసే యోచనలో ఉంది. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మాదిరి రైతు సాధికార సంస్థలా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. దానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చి రైతుల రుణాలను మాఫీ చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది.

కార్పొరేషన్‌కు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చి.. ఒకేసారి రూ. 20 వేల కోట్లను బ్యాంకు ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. బ్యాంకు వద్ద తీసుకున్న రుణాలకు ప్రభుత్వం ప్రతి నెలా లేదా ప్రతి సంవత్సరం కొంత మొత్తం చెల్లించనుంది.

# సంపాదకీయం

## వైఎస్ షర్మిలపై వ్యూహం మొదలు!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియమితులైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికార వైసీపీ నేతలు అప్పుడే తమ వ్యూహాన్ని మొదలుపెట్టేశారని టాక్ నడుస్తోంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కుమారుడు, కుమార్తెగానే వైఎస్ జగన్, వైఎస్ షర్మిలకు గుర్తింపు ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం షర్మిలను ఏపీ పీసీసీ అధ్యక్షురాలిని చేసింది కూడా ఈ కోణంలోనే. వైఎస్సార్ కు ప్రజల్లో ఉన్న లెగసీని వాడుకోవడానికే వైఎస్ షర్మిలకు అవకాశమిచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు వైఎస్ జగన్ సైతం తన తండ్రి వైఎస్సార్ లెగసీ, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణతోనే రాజకీయాలు చేస్తూ వస్తున్నారు. జగన్ పార్టీ పేరే.. వైఎస్సార్ కాంగ్రెస్ అని తన తండ్రితో మొదలవుతోంది. వైఎస్సార్ లెగసీకి తనను మాత్రమే ఏకైక అర్హుడిగా జగన్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వైఎస్ షర్మిల ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా రావడంతో జగన్ కు పోటీగా షర్మిల కూడా వచ్చినట్టయింది. వైఎస్సార్ లెగసీని తన అన్న జగన్ తో పాటు షర్మిల ఖచ్చితంగా వాడుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వైసీపీ అప్రమత్తమైంది. జగన్ కు చెందిన సాక్షి మీడియాలో కానీ, వైసీపీ అనుకూల మీడియాలోనూ ఎక్కడా వైఎస్ అనే ఇంటి పేరును షర్మిల ముందు జత చేయడం లేదు, జగన్ కు చెందిన సాక్షి పత్రికలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల అని మాత్రమే పేర్కొనడం ఇందుకు నిదర్శనం. ఎక్కడా కూడా వైఎస్ అనే పదమే కనిపించలేదు. అదేవిధంగా వైసీపీ అనుకూల మీడియాలోనూ షర్మిల అని మాత్రమే పేర్కొంటున్నారు లేదా ఆమె భర్త ఇంటిపేరును ఆమె పేరు ముందు చేరుస్తుండటం గమనార్హం. ఇంకో వైపు వైసీపీ నేతలు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఊరూ పేరూ లేని పార్టీ అని.. దానికి.. 0.1 శాతం ఓట్లు కూడా లేవని.. అలాంటి పార్టీకి ఎవరు అధ్యక్షులుగా వస్తే తమకేంటి అంటూ మీడియా ముందు తేలిగ్గా తీసుకుంటున్నట్టు మాట్లాడుతున్నారు. లోలోన మాత్రం వైసీపీ నేతలు ఆందోళన చెందుతున్నట్టు చెబుతున్నారు. వాస్తవానికి.. కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్న ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలే ఆ తర్వాత వైసీపీకి మళ్లారు. ఇప్పుడు వైఎస్ షర్మిల రూపంలో ఏపీ కాంగ్రెస్ కొత్త రూపు సంతరించుకోవడంతో ఈ వర్గాల ఓటు బ్యాంక్ కాంగ్రెస్ కు మళ్లితే అది అంతిమంగా వైసీపీకే నష్టం చేకూరుస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వైఎస్ షర్మిలపై మొదటి రోజు నుంచే వైసీపీ తన గేమ్ ను స్టార్ట్ చేసిందని అంటున్నారు. ఇందులో భాగంగానే వైఎస్ షర్మిలను వైఎస్సార్ లెగసీకి దూరం చేసేందుకు ఆమెను కేవలం షర్మిలగా మాత్రమే పేర్కొంటున్నారని అంటున్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి...

**జిల్లాలోని ఆయా శాఖలు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలి ...**

**గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్.**





జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) : మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ గౌతమ్ ముందస్తుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను అధికారులు అందరూ సమన్వయంతో చేయాల్సిందిగా సూచించారు. దీంతో పాటు గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణ, పోలీసు గౌరవ వందనం కార్యక్రమాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని తెలిపారు. అలాగే కలెక్టరేట్ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం నిర్వహణ విషయాలపై సంబంధిత మున్సిపల్ కమిషనర్కు అవసరమైన సూచనలు చేశారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వేదికను అందంగా పుష్పాలంకరణతో అందంగా ఉండేలా చేయాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య అతిథులకు గణతంత్ర దినోత్సవ ఆహ్వానపత్రాలను అందచేయాలని కలెక్టర్ గౌతమ్ సమావేశంలో అధికారులకు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించే కార్యక్రమాలను రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు. జిల్లా ప్రగతి పై రూపొందించే కాపీ ఏర్పాట్లను సీపీవో ఆధ్వర్యంలో తయారు చేయాల్సిందిగా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. జాతీయ భావం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు.

# తెలుగువారి ఆదర్శ పురుషుడు ఎన్టీఆర్

**- తెలుగు ప్రజల ఆత్మగౌరవం ఎన్టీఆర్ ఆయన చేసిన సేవలు మరువలేనివి**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అరికెల నర్సారెడ్డి,టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు యాద గౌడ్ వెల్లడి**




నిజామాబాద్ అర్బన్, జనవరి 18 : విశ్వవిఖ్యాత నట సార్వభౌమునిగా తెలుగు నాట రాజకీయ చైతన్యాన్ని రగిలించిన నాయకునిగా వన్నెతెచ్చిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు దేగం యాదగౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహం వద్దకు నేతలు చేరుకొని ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అరికెలా నర్సా రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో తెలుగువారికి ఆదర్శ పురు షుడైన ఎన్టీఆర్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని రాష్ట్ర జాతీయ స్థాయిలో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకుని రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించిన మహా నేత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. యాదగౌడ్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరైన ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినీ చిత్ర పరిశ్రమల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకు న్న గొప్ప నేత అని అన్నారు. రాజకీయ చలనచిత్ర పరిశ్రమల్లో ఆయన చేసిన సేవలు ఎనలేని వన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెరిస్తే తెర.. మూస్తే బోర్డు

బేల : సర్కారు పాఠశాలల్లో కార్పొరేట్ తరహాలో సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి. 'మన ఊరు – మన బడి' పథకంలో భాగంగా పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రాగా తాజాగా దృశ్య బోధనకు సన్నాహాలు చేస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ టచ్‌స్క్రీన్ టీవీల ద్వారా దృశ్య బోధన అందించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలకు డిజిటల్ టీవీలు, విద్యుత్తు సదుపాయం కోసం సౌర పలకలు అమర్చుతున్నారు. ఈ నెల 20 నుంచి డిజిటల్ బోధన అమల్లోకి రానుంది. జిల్లాలో తొలివిడతలో 'మన ఊరు – మన బడి' కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నారు. పనులు పూర్తి చేసి ఆధునిక సదుపాయాలను విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని అధికారులు యోచిస్తున్నారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ బోధన అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దీనికి తెలంగాణ స్టేట్ టెక్నోలాజికల్ సర్వీసెస్(టీఎస్‌టీఎస్) సాయాన్ని తీసుకుంది. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఐఎఫ్ఎస్(ఇంటరాక్టివ్ ఫ్లాట్ స్క్రీన్) టీవీల ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో బోధనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మొదటి దశలో 56 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ పరికరాలు అందజేశారు.

**ఒక్కో బడికి రూ.10.59 లక్షల పరికరాలు**

డిజిటల్ బోధనలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలలకు పరికరాలు చేరాయి. తరగతి గదుల మరమ్మతులు, రక్షణ వసతులతో సిద్ధంగా ఉన్న 8, 9, 10 తరగతి గదుల్లో వీటి బిగింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే జిల్లాలో 56 పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు ధ్రువీకరించారు. కొన్ని చోట్ల సాంకేతిక కారణాలతో ప్రారంభం కావాల్సి ఉంది. ప్రతి పాఠశాలకు రూ.10.58 లక్షల విలువైన 75 అంగుళాల ఇంటరాక్టివ్ ఫ్లాట్ స్క్రీన్, ఒపీఎస్ మెటల్ ఫ్రేమ్, 2 కేవీఏ ఆన్‌లైన్ యూపీఎస్ ఆరు బ్యాటరీలు, ఇతర పరికరాలు పాఠశాలలకు పంపిణీ చేశారు. దాదాపు అన్నీ పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు. విద్యుత్తు సరఫరా లేకున్నా ఆరుగంటల పాటు బ్యాక్‌అప్‌తో బ్యాటరీలు పని చేస్తాయి. టీవీకి ఇరువైపులా



గ్రీన్ చాక్‌బోర్డు ఏర్పాటు చేశారు. ఇది బోధనకు ఉపయోగపడటంతో పాటు టచ్‌స్క్రీన్ టీవీకి రక్షణగా ఉండేటట్లు బిగించారు. యూట్యూబ్, యాప్‌ల సాయంతో పాఠాలు బోధించేందుకు వైఫై(ఇంటర్‌నెట్) వ్యవస్థ అందుబాటులో ఉంచనున్నారు. స్క్రీన్‌పై బోధన చేసే విధంగా ఇటీవల కొన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి వ్యవస్థ కలిగిన ప్రైవేట్ పాఠశాలలు జిల్లాలో లేవు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగే అవకాశముందని జిల్లా అధికారులు భావిస్తున్నారు.

**డిజిటల్ బోధనకు ఏర్పాట్లు పూర్తి – సుజాత్‌ఖాన్, సెక్టోరియల్ అధికారి, ఆదిలాబాద్**

జిల్లాలో 56 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేయగా ఒక్కో దాంట్లో మూడు గదుల చొప్పున 56 డిజిటల్ టచ్‌స్క్రీన్ టీవీలు, గ్రీన్ బోర్డులు బిగించే ప్రక్రియ పూర్తయింది. సాంకేతిక కారణాలతో కొన్ని చోట్ల పూర్తికావాల్సి ఉంది. తొలి విడతలో 22 ఉన్నత పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున ఇటీవల శిక్షణ ఇచ్చాం. మిగతా వారికి త్వరలో ఇస్తాం. ఈ నెల 20న విద్యా దినోత్సవం సందర్భంగా డిజిటల్ బోధనను ప్రారంభిస్తాం.

# గ్రామాభివృద్ధియే ధ్యేయం...

## అందరి సహకారంతోనే ముందుకు...

## సర్పంచ్ జామ్ రవి

శామీర్ పేట (గరుడ వార్త) : గ్రామాన్ని అందరి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి పతంలో ముందుకు తీసుకెళ్లగలుగుతున్నానని గ్రామ సర్పంచ్ జామ్ రవి అన్నారు. గురువారం మండల కేంద్రం మూడుచింతలపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో జిపిడిపి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పన తోటే గ్రామ అభివృద్ధి సాధ్యమన్నారు. 2024



– 2025 సంవత్సరానికి వార్షిక బడ్జెట్ ఏర్పాటు చేసి గ్రామంలో చేపట్టాల్సిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళిక ను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఏ వార్డులో అవసరం ఉన్నదో అవార్డుల్లో కావలసిన ప్రధానమైన మౌలిక సదుపాయాలను చేపట్టానన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటరమణ రెడ్డి, వార్డు సభ్యులు, ఎంపిటిసి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నృత్య శిరోమణి అవార్డు గ్రహీతకు టి ఎస్ ఆర్ టి సి ఎండి సజ్జనార్ సన్మానం



శామీర్ పేట (గరుడ వార్త) : ఆర్టీసీ ఉద్యోగి, నృత్య శిరోమణి అవార్డు గ్రహీతను టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ గురువారం సన్మానించారు. శామీర్ పేట మండలం హకీంపేట ఆర్టీసీ డిపోలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మురారి రామ్మోహన్ ఈనెల 12న నృత్య శిరోమణి అవార్డు అందుకున్నారు. ఈ విషయం తెలిసిన తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ బస్సులో పిలిపించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దాలు సరే.. ఆపరేషన్లు ఎప్పుడు?

రంగారెడ్డి : ప్రజల్లో కంటిచూపు సమస్యను నివారించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం జిల్లాలో ముగిసింది. ప్రతీ నలుగురిలో ఒకరికి కంటి సమస్య ఉన్నట్లు తమ పరీక్షల్లో వైద్య బృందాలు గుర్తించాయి. దగ్గరి చూపు సమస్య ఉన్నవారికి రీడింగ్ అద్దాలు ఇవ్వగా దూరపు చూపు, ఇతర దృష్టి సమస్య అధికంగా ఉన్నవారికి ప్రిస్క్రిప్షన్ అద్దాలకు రెఫర్ చేసి అర్డర్ అనంతరం వచ్చిన వాటిని పంపిణీ చేస్తున్నారు. దృష్టి లోపం తీవ్రంగా ఉన్న వారికి ఆపరేషన్లు చేయాల్సి ఉన్నా.. నగరంలోని సరోజినిదేవి కంటి ఆస్పత్రికి వెళ్లి ఆపరేషన్ చేయించుకోవాలని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. మొత్తానికి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని కేవలం అద్దాల పంపిణీతో సరిపెట్టారు. ఆపరేషన్లు అవసరమైన వారికి వైద్య శిబిరాలు నిర్వహించకపోవం, వారిని ఆస్పత్రులకు తరలించకపోవడంతో అలాంటి సమస్యలున్న వారు కంటి వెలుగు క్యాంపులకు రావడం లేదు. 18ఏళ్లు పైబడిన వారికే నేత్ర పరీక్షలు నిర్వహించగా ఎక్కువగా 40ఏళ్లు పైబడిన వారిలో దూరపు, దగ్గరి చూపు సమస్యలున్నట్టు గుర్తించారు. 50ఏళ్ల పైబడి వారిలో చాలా మందికి ఆపరేషన్లు అవసరం ఉన్నట్టు నిర్ధారించారు.

**కళ్లద్దాల పంపిణీతో సరి!**

జిల్లాలో 558గ్రామ పంచాయతీల్లో 80 బృందాలు 640 వైద్య సిబ్బంది వంద రోజుల పాటు గ్రామాల్లో క్యాంపులు నిర్వహించారు. 8,50,879మందికి కంటి పరీక్షలు చేసిన దగ్గరి చూపు సమస్యన్న 1,05,379 మందికి రీడింగ్ అద్దాలు అందజేశారు. 95,057మందికి ఇతరత్రా కంటి సమస్యలున్నట్లు గుర్తించారు. వారిలో 60,731మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఇవ్వగా మరో 34,326 మందికి కళ్లద్దాలివ్వడం పెంగింగ్ పెట్టారు.

పరీక్షలకే పరిమితం అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ల ఊసే లేదు. కంటి పరీక్షలు చేసిన తర్వాత ఆపరేషన్లు అవసరం అనైనా చెప్పలేదు. కండి ఆపరేషన్లు అసవరమున్న వారికి ఎలాంటి ప్రత్యేక క్యాంపులూ నిర్వహించలేదు. దీంతో చాలా మంది ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ తీసుకొని ఊరుకున్నారు. కంటి చూపు, ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకుతుందనే ఆశతో కంటి వెలుగు శిబిరాలకు వెళ్లిన ప్రజలకు నిరాశే మిగిలింది. తీవ్ర కంటి సమస్యలున్నా టాబ్లెట్లు, డ్రాప్స్‌తో సరిపెట్టారు. ఎలాగూ ఆపరేషన్లు చేయడం లేకుకాదని అలాంటి వారి వివరాలనూ వైద్యాధికారులు రికార్డు చేయలేదు. ఆపరేషన్లు ఎప్పుడు చేస్తారని రోగులు అగిగితే ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదంటూ మొహంమీదే చెప్పేస్తున్నారు.

**ఆపరేషన్ల కోసం నిరీక్షణ**

మొదటి విడత కంటి వెలుగులో ఆపరేషన్లకు గుర్తించిన పేదలు ఇంకా ఎదురు చూస్తున్నారు. కంటి శుక్లం, బిందు, పొర, మెల్లకన్ను తదితర లోపాలున్న వారిని పుష్పగిరి, సరోజిన తదితర కంటి ఆస్పత్రులకు రెఫర్ చేసి ఊరుకున్నారు. ఆపరేషన్లు మాత్రం చేయించలేదు. కంటి వైద్య చికిత్సలకు జిల్లాలో 25 నోడల్ అసుపత్రులను ప్రభుత్వం గుర్తించింది. వాటిలో ఒకటి రెండు మినహా అన్నీ ప్రవేట్ ఆసుపత్రులే. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో 8,60,898 మంది పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 58,230 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. 8 వేల మందికి శస్త్ర చికిత్స చేయించారు. 50,230 మందికి శస్త్రచికిత్సలు చేయాల్సి ఉంది. వీరు రెండేళ్లుగా ఎదురు చూస్తున్నారు. బాధ పడలేక కొందరు ప్రైవేట్ ఆస్పత్రులో చికిత్సలు చేయించుకున్నారు. ఆపరేషన్ల కోసం అందుబాటులో ఉన్న వైద్యులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

# కొలువుల ఆశ.. డబ్బుల కాజేత

ఆదిలాబాద్ : కొందరు అక్రమార్కులు అమాయక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం చేస్తున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రధానంగా రిమ్స్‌నే లక్ష్యంగా చేసుకొని అవుట్ సోర్సింగ్(పొరుగు సేవల) ద్వారా ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ ఆపరేటర్ ఇతర ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి రూ.లక్షల్లో వసూలు చేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. అంతా అయ్యాక మోసపోయినట్లు గ్రహించిన బాధితులు లబోదిబోమంటున్నారు. తాజాగా రిమ్స్‌లోని డయాలసిస్ కేంద్రంలో ఒక జీఎన్ఎం, కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగ నియామక పత్రాలను కొందరు సృష్టించి అందజేశారు. నిజంగానే తమకు ఉద్యోగం వచ్చిందన్న సంతోషంతో ఆ అభ్యర్థులు డయాలసిస్ కేంద్రానికి రాగా అవి నకిలీ పత్రాలనీ తేలటం అవాక్కయ్యారు.

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొందరు అక్రమార్కులు రూ.లక్షల్లో నిరుద్యోగుల నుంచి దండుకొని మోసగిస్తున్నారు. రిమ్స్‌లో ఒప్పంద ప్రాతిపదికన స్టాఫ్‌నర్సు, సెక్యూరిటీ గార్డు, ల్యాబ్ టెక్నీషియన్, పేషెంట్‌కేర్, రికార్డు అసిస్టెంట్.. ఇలా పలు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులను మభ్య పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నా నిరుద్యోగులు మోసం పోతూనే ఉన్నారు. రిమ్స్‌లో ఇలా అక్రమాలకు పాల్పడ్డ ఉద్యోగిని ఒకరిని అధికారులు విధుల నుంచి తొలగించారు. కొందరు రిమ్స్‌లో పని చేసే ఉద్యోగులే ఇలాంటి దందాకు తెరలేపారనే ప్రచారం ఉంది.

వెలుగు చూసిందిలా..

నిజామాబాద్ నుంచి నకిలీ నియామక పత్రాలు తీసుకున్న అభ్యర్థులు రిమ్స్ డయాలసిస్ కేంద్రానికి వచ్చి ఆ కేంద్రంలో నియామక పత్రాలను అందజేశారు. అయితే అప్పటికే ఆ కేంద్రంలో అన్ని పోస్టులు భర్తీ అయి ఉండటంతో అనుమానం వచ్చిన కేంద్రం ఉద్యోగి డయాలసిస్ కేంద్రం నిర్వహించే అపెక్స్ కిడ్నీ కేర్ సంస్థ ప్రతినిధులను సంప్రదించాడు. వారు నియామక పత్రాలు చూసి నకిలీవని తేల్చారు. అనంతరం వారు ఆ పత్రాలు తీసుకొచ్చిన అభ్యర్థులను విచారించటానికి యత్నించగా వారు సరైన సమాచారం ఇవ్వకుండా అక్కడి నుంచి జారుకున్నారు.

తప్పుడు నియామకపత్రాలు ఇలా..

'అపెక్స్ కిడ్నీ కేర్' సంస్థ ద్వారా ఆదిలాబాద్ రిమ్స్‌లోని డయాలసిస్ కేంద్రంలో 'కంప్యూటర్ ఆపరేటర్'గా నియమితులైనట్లు జారీ చేసిన నియామక పత్రం ఇది. ఇలానే జీఎన్ఎం ఉద్యోగ నియామక పత్రాన్ని సైతం జారీ చేశారు. ఎవరి ద్వారానో నిజామాబాద్‌కు చెందిన వ్యక్తి పరిచయమై రిమ్స్ డయాలసిస్ కేంద్రంలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ అభ్యర్థులను మభ్య పెట్టాడు. అనంతరం నిజామాబాద్‌కు పిలిపించి నకిలీ నియామక పత్రాలు అంటగట్టాడు. సదరు అభ్యర్థులు ఇద్దరు రిమ్స్ డయాలసిస్ కేంద్రానికి వెళ్లగా అవి నకిలీ(తప్పుడు)వి అని తేలటంతో వారు అవాక్కయ్యారు. ఈ విషయమై అపెక్స్ కిడ్నీ కేర్ సంస్థ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వేరుశనగదే అగ్రభాగం..!

మహబూబ్‌నగర్: యాసంగి సాగులో పాలమూరులో ఇప్పటి వరకు వేరుశనగ పంటదే అగ్రస్థానం. ఉమ్మడి జిల్లాలో ఈ పంటను 1,47,343 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. అత్యధికంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 1,01,913 ఎకరాల్లో ఈ పంట సాగవుతోంది. వ్యవసాయ శాఖ విడుదల చేసిన తాజా నివేదికలో ఉమ్మడి జిల్లాలోని పంటల సాగు వివరాలను వెల్లడించారు. ఈ యాసంగిలో ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే అవకాశాలు లేకపోవడం, భూగర్భ జలాలు తగ్గుతుండటంతో సాగుపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 7.11 లక్షల ఎకరాల సాధారణ సాగు ఉండగా ఇప్పటి వరకు కేవలం 2.68 లక్షల ఎకరాల్లో మాత్రమే వివిధ పంటలను సాగు చేశారు. మొత్తం సాధారణ సాగులో 37.69 శాతం మాత్రమే పంటలు వేశారు. వరి సాగు విస్తీర్ణం తగ్గుతుండటంతో సాధారణ సాగుపై ప్రభావం చూపుతోంది. రైతులు ఇతర ఆరుతడి పంటలు వేసేందుకు చూస్తున్నారు. ఎక్కువ మంది వేరుశనగ వేస్తున్నారు. గతేడాది యాసంగిలో ఉమ్మడి పాలమూరులో మొత్తం 6,52,407 ఎకరాల్లో వరి వేశారు. సంక్రాంతి నాటికి అందులో సగమైనా వేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు వరి సాగైంది కేవలం 51,259 ఎకరాల్లో మాత్రమే. కొన్ని చోట్ల వరినాట్లు వేస్తున్నా ఫిబ్రవరి నాటికి 2.50లక్షల ఎకరాలు కూడా దాటే అవకాశం లేదని అధికారులు భావిస్తున్నారు. గత యాసంగితో పోల్చుకుంటే సగానికి పడిపోయే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలో వేరుశనగ తర్వాత పెసర్లు 33 వేల ఎకరాలు,మినుములు 24 వేల ఎకరాలు, మొక్కజొన్నను 22 వేల ఎకరాల్లో సాగు



చేస్తున్నారు.వరిపై తీవ్ర ప్రభావం..: ఓ వైపు సాగునీరు లేదు. మరోవైపు భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. పెట్టుబడి పెట్టి ఇతర పంటలు వేస్తే గిట్టుబాటు అవుతుందో? లేదో? అన్న ఆందోళనలో అన్నదాతలు ఉన్నారు. ప్రస్తుతానికి బోర్ల ద్వారా నీరందుతోంది. రానున్న రోజుల్లో బోర్లు ఎండిపోతే పరిస్థితి ఏమిటన్న మీమాంస రైతుల్లో ఉంది. దీనికి తోడు రైతులకు ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతుబంధు అందలేదు. ఎకరా, రెండెకరాల్లో ఉన్న రైతులకు మాత్రమే పడ్డాయి. యాసంగిలో కౌలు రైతులు ఎక్కువగా సాగు చేస్తారు. ఉమ్మడి జిల్లాలో చిన్న, సన్నకారు, కౌలు రైతులు సుమారు 2.80 లక్షల మంది ఉన్నారు. వీరూ కూడా ఈ యాసంగిలో సాగుపై సందిగ్ధంలో ఉన్నారు. పెట్టుబడి పెట్టి సాగు చేస్తే పంట చేతికి రాకపోతే తమ పరిస్థితి ఏమిటన్న ఆందోళన ఉండటంతో చాలా మంది రైతులు ఖాళీగా ఉండడమే మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారు.

ఆరుతడి పంట సాగు చేశావర్షాభావ పరిస్థితులతో ఆరుతడి పంటగా మొక్కజొన్న సాగు చేశాను. వ్యవసాయానికి సరిపడా విద్యుత్తు సరఫరా అవుతున్నా..బోరు బావిలో నీటి మట్టం తగ్గిపోతుండటంతో వరి సాగు ఆపేశాను. 1.20 ఎకరాల్లో మొక్కజొన్న సాగుతో ఇబ్బందులు తప్పాయి. కొంత విస్తీర్ణంలో కూరగాయలు సాగు చేశాను. తక్కువ వ్యవధిలో పంట చేతికి అందడంతోపాటు గిట్టుబాటు అవుతుంది.
శ్రీశైలం, మసిగుండ్లపల్లి

# దిన దిన గండం



ఇల్లెందు : వ్యవసాయ, తాగునీటి అవసరాలు తీరుస్తున్న కూసుమంచి మండలం పాలేరు జలాశయం నీటిమట్టం క్రమేణా తగ్గుతోంది. 23 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టం కలిగిన రిజర్వాయర్‌లో ప్రస్తుతం 14 అడుగుల నీరు మాత్రమే ఉంది. 2.558 టీఎంసీల సామర్థ్యం కలిగిన జలాశయంలో 1.20 టీఎంసీల నీరు మాత్రమే దర్శనమిస్తోంది. ఇందులో ఒక్క టీఎంసీ కంటే ఎక్కువ వినియోగించుకునే అవకాశం లేకపోవటం, ఒకవైపు పాలేరు పాతకాల్వ కు నీటి విడుదల, మరోవైపు ఖమ్మం, ఇతర జిల్లాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీరందించాల్సిన అవసరాలు ఆందోళనకరంగా మారుతున్నాయి.

నెల రోజులుగా ఇన్‌ఫ్లో నిల్

పాలేరు జలాశయం నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్. దీని పరివాహక ప్రాంతంలో కురిసే వర్షం నీటిని చేరవేసే పాలేరు ఏరు.. సాగర్ జలాశయం ఎడమ కాల్వ ఈ జలాశయానికి ప్రధాన నీటి వనరులు. ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లోని 4,500 ఎకరాల్లో ఇది విస్తరించి ఉంది. నిల్వ జలాలతో ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, ములుగు జిల్లాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి అవసరాలు తీర్చాలి. కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో పాతకాల్వ ద్వారా సుమారు 20వేల ఎకరాలకు సాగునీరందించాలి. నెలరోజులుగా ఇన్‌ఫ్లో లేకపోవటంతో నీటిమట్టం తగ్గుముఖం పడుతోంది.

వివిధ జిల్లాలకూ ఇక్కడి నుంచే సరఫరా

వారబందీ ప్రకారం పంట కాలం పూర్తయ్యే వరకు కనీసం పది తడులకు నీళ్లివ్వాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఇందుకు 0.50–0.60 టీఎంసీల అవసరమవుతాయని జలవనరులశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు మిషన్ భగీరథ పథకం ద్వారా ఖమ్మం నగరంలో 1.89 లక్షల మందికి రోజూ 37 మిలియన్ లీటర్లు సరఫరా చేస్తున్నారు. కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, ఖమ్మం గ్రామీణం, ముదిగొండ, రఘునాథపాలెం మండలాల్లో 4.16 లక్షల మందికి నిత్యం సుమారు 40 మిలియన్ లీటర్ల నీటిని ఇక్కడి నుంచి పంపిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, చివ్వెంలతో పాటు వివిధ గ్రామాలు, తుంగతుర్తి నియోజకవర్గం, కోదాడ మండలం మోతె మండలం, ములుగు జిల్లాలోని ఒక మండలం, మహబూబాబాద్ జిల్లా, వరంగల్ జిల్లాలోని వివిధ గ్రామాలకు ఇక్కడి నుంచే తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

రోజూ 300 క్యూసెక్కుల నీటి వినియోగం

ప్రస్తుతం పాలేరు జలాశయం నుంచి ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లాలోని ఆరు మండలాలు, సూర్యాపేట జిల్లాలో 350 గ్రామాలు, పూర్వ వరంగల్ జిల్లాలో 1,650 గ్రామాలకు తాగునీరందించేందుకు రోజూ 125.60 క్యూసెక్కులు పంపిస్తున్నారు. జలాశయం చుట్టూ ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో రైతులు సుమారు 3,500 మోటర్లతో పంటలు పండిస్తున్నారు. ఇందుకోసం 150–170 క్యూసెక్కుల నీరు వినియోగిస్తున్నట్లు అంచనా. పైగా రోజూ 20 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో తగ్గిపోతోంది. ఈనేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్ననీరు 15 రోజులకు కూడా సరిపోదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పాలేరు కాల్వకు నీరు విడుదల చేయాలని రైతుల ఒత్తిడి

కేవలం తాగటానికే 15 రోజులకు మించి నీరందించలేని పరిస్థితి ఒకవైపు నెలకొంది. పాలేరు పాతకాల్వకు సాగునీరు విడుదల చేయాలని ఆయకట్టు రైతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఒత్తిడి తెస్తున్నారు. మంత్రి పాల్గొంటున్న ప్రతి కార్యక్రమానికి వెళ్లి నీటిని విడుదల చేయించాలంటూ పదేపదే కోరుతున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో సాగర్, శ్రీరాంసాగర్ నుంచి సాధ్యమైనంత మేరకు నీటిని పాలేరు జలాశయానికి చేరవేసేందుకు మంత్రి దృష్టి సారించాల్సి ఉంది.

# జాడ లేని సేవలు



ఇల్లెందు : పుర వాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, ముంగిట్లోకే వచ్చి పట్టణ ప్రజల అవసరాలు తీర్చేందుకూ ప్రభుత్వం వార్డు అధికారులను నియమించింది. వీరి బాధ్యతలు, విధులను వివరిస్తూ గత ప్రభుత్వ హయాంలో జీఓ నంబర్లు 109, 236 విడుదల చేశారు. రెవెన్యూ శాఖ నుంచి వీఆర్ఏలు, ఇతర సిబ్బందిని పురపాలికల్లో వార్డు అధికారులుగా నియమించారు. ఈ ప్రక్రియ పూర్తయి ఏడాది గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయి సేవలందటం లేదు. వారి బాధ్యతలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల వ్యాప్తంగా పురపాలికల్లో ఉన్న వార్డు అధికారులను కేవలం ఇంటి, కుళాయి, ఇతర పన్నుల వసూలు, ప్రభుత్వ సర్వేలకే వినియోగిస్తున్నారు. ఫలితంగా స్థానికులు ఎప్పటిలా సమస్యల పరిష్కారానికి పురపాలిక కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు.

కానరాని మార్పు...

పురపాలిక ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్నీ వార్డు అధికారే దగ్గరుండి పూర్తి చేయాలి. ఉభయ జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. తాగునీటి సమస్య, పారిశుద్ధ్య పరిరక్షణ, వీధిలైట్ల ఏర్పాటు, దోమల నివారణ వంటి ఇబ్బందులు తెలిపేందుకు బాధితులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూనే ఉన్నారు. ఇంటి, పంపు, అదనపు భవన నిర్మాణాల అనుమతులు, పింఛన్, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు ఆన్‌లైన్ చేసి పురపాలక కార్యాలయాలకు వెళ్లి ఇస్తున్నారు. మరోపక్క పర్యవేక్షణ కొరవడటంతో పురపాలక స్థలాలు, రహదారులు, కాలువలు కబ్జాకు గురవుతూనే ఉన్నాయి.

విధులు ఇలా..

ప్రతిరోజూ పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ.
ఉదయం, సాయంత్రం ప్రజారోగ్య కార్మికుల పనులు పరిశీలించి మస్టర్లు నమోదు చేసుకోవడం.
వార్డుల్లో ఇంటింటికీ తడి, పొడి చెత్త సేకరణ, వాటిని డంపింగ్ యార్డు తరలించి, రీసైకిల్ చేయించటం.
నిత్యం రహదారులు శుభ్రం చేయించటం, కాలువలు, ప్రజా శౌచాలయాలు శుభ్రం చేయించడం.
పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు మార్కెట్లు, మాంసాహార దుకాణాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడం.
ప్లాస్టిక్ నివారణ చర్యలు.
పారిశుద్ధ్యం విషయంలో ప్రజా చైతన్యం పెంచటం.
హరితహారంలో భాగంగా మొక్కలు నాటడం, నర్సరీలు పెంచడం, పార్కుల అభివృద్ధి.
వార్డుల్లో వీధిలైట్లు, తాగునీటి సరఫరా తదితర సమస్యల పరిష్కారం.
నూతన ఇంటి నిర్మాణం, పంపు ఏర్పాటు దరఖాస్తులు, పింఛన్లు, ఇతర ప్రభుత్వ పథకాలకు అర్హుల వద్దకే వచ్చి దరఖాస్తులు స్వీకరణ.
అక్రమ నిర్మాణాలు, పురపాలక స్థలాలు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి.

వార్డు అధికారులు చేపట్టాల్సిన విధులపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఇతర దరఖాస్తులను వారే తీసుకుని పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నాం. వార్డు అధికారుల సేవలను పటిష్ఠంగా అమలుపరుస్తాం.
షేక్ అంకుశ్ షా వలీ, పురపాలిక మేనేజర్, ఇల్లెందు

# గ్యారంటీ మాటేమిటి?

పాల్వంచ : ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటుంది. దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు పథకాలు వర్తిస్తాయి. కానీ, అర్హులై ఉండీ రేషన్‌కార్డుల్లేని వారు కొత్త ప్రభుత్వం అమలు చేసే 'అభయహస్తం' ఆరు గ్యారంటీలు వర్తించవేమోనని ఆందోళన చెందుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలో 21 మండలాలున్నాయి. కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం మహాలక్ష్మి, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం, చేయూత, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను ప్రకటించింది. వాటిని దశల వారీగా అమలుపరిచేందుకు కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా 'ప్రజాపాలన' గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్ చేస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పటివరకు కార్డుల్లేని వారు తమ పేర్లు అర్హుల జాబితాలో ఉంటాయో? లేదా తీసేస్తారేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మొత్తం రేషన్ కార్డులు 2,93,323 ఉన్నాయి. వీటిల్లో తెలుపు కార్డులు 2,74,519, అన్నపూర్ణ 18,801, అంత్యోదయ పథకం లబ్ధిదారులు ముగ్గురు ఉన్నారు. వీటిల్లో ఏ కార్డులేని కుటుంబాలు జిల్లాలో సుమారు 30 శాతం ఉంటాయని అంచనా.

కొత్తగా 25,557 దరఖాస్తులు.. పదేళ్లలో పేదలు కొత్త రేషన్‌కార్డులు కోరుతూ ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమాల్లో మొరపెట్టుకున్నారు. కానీ కొత్తకార్డులు ఇవ్వలేదు. కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ అర్హులందరికీ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించింది. ఈలోపే గ్యారంటీల అమలుకు దరఖాస్తులు స్వీకరిస్తోంది. దరఖాస్తులకు రేషన్ కార్డు నకలు తప్పనిసరి అనే నిబంధన అయోమయంలో పడేస్తోంది. 'ప్రజాపాలన' దరఖాస్తుల పరిశీలన అనంతరం వెంటనే ప్రభుత్వం గ్యారంటీల అమలుకు పచ్చజెండా ఊపితే తమ పరిస్థితి ఏమిటనే సందిగ్ధంలో కార్డులేని వారున్నారు. జిల్లాలో కొత్త కార్డులు కోరుతూ 25,557 మంది దరఖాస్తులందాయి. వీటిలో నిబంధనలకు విరుద్ధంగా 6,183 ఉన్నట్లు తేలింది. 'ప్రభుత్వ ఆదేశాలతో పథకాల దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తున్నాం. కొత్త రేషన్ కార్డులు ఇచ్చాకే లబ్ధిదారుల ఎంపిక జరిగే అవకాశం ఉంది' అని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

# టీ-హబ్.. సేవల్లో భేష్

మంచిర్యాల : జిల్లా కేంద్రంలో అందుబాటులోకి వచ్చిన తెలంగాణ డయాగ్నొస్టిక్స్(టీ-హబ్)మెరుగైన ఫలితాన్నిస్తోంది. గత ప్రభుత్వం ఇక్కడ 134 రకాల పరీక్షలను విడతల వారీగా అందిస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం 57 రకాలకు 50 సేవలు అందుతున్నట్లు తెలుస్తోంది. ఈ జనవరి నుంచి పూర్తిస్థాయిలో సేవలు అందించాల్సి ఉండగా ప్రభుత్వం మారడంతో కొంత జాప్యమవుతున్నట్లు సమాచారం. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా జులై ఒకటో తేదీన ప్రారంభించగా అధికారికంగా పక్షంరోజుల తర్వాత సేవలు మొదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య కేంద్రాల నుంచి అయిదు వాహనాల ద్వారా నిత్యం వందల సంఖ్యలో నమూనాలు తరలిస్తుండగా సంబంధిత వాటికి అవసరమైన, అందుబాటులో ఉన్న పరీక్షలు నిర్వహించి ఫలితాలను ఆన్‌లైన్ ద్వారా ఆయా కేంద్రాలకు ఎప్పటికప్పుడు పంపిస్తున్నారు. సేవలపరంగా హబ్ భేషుగ్గానే కనిపిస్తున్నా సిబ్బంది కొరత ఇంకా వెక్కిరిస్తూనే ఉంది. అరకొరగా టెక్నీషియన్లు, పలు విభాగాల్లో నిపుణులు లేక కొంత ఇబ్బందికరంగా మారుతోంది.

వేలల్లో బాధితులు.. లక్షల్లో పరీక్షలు

టీ-హబ్‌లో సిబ్బంది కొరత ఇబ్బంది పెడుతున్నా ఉన్నవారే సర్దుబాటు చేసుకుంటూ నెట్టుకొస్తున్నారు. మెరుగైన ఫలితాలు అందిస్తున్నారు. రోజువారీగా వచ్చే నమూనాలను ఏ రోజుకు ఆ రోజే పరీక్షలు నిర్వహించి అర్ధరాత్రి వరకు ఫలితాన్ని బాధిత చరవాణికి పంపిస్తున్నారు. మరుసటిరోజు దగ్గరలోని వైద్యుడిని సంప్రదించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని బస్తీ, పల్లె దవాఖానాలతో పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల నుంచి రోజు వందల్లో వస్తున్నా ఎలాంటి జాప్యం జరగకుండా పరీక్షలు మొదలు పెడుతున్నారు. గడిచిన అయిదు నెలల్లో వేలమందికి సంబంధించిన నమూనాలకు లక్షల్లో పలు రకాల పరీక్షలు చేయడం విశేషం. టెక్నీషియన్లు సరిపడా లేకపోయినా భారంగా మారుతున్నా బాధితుల సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చేస్తున్నారు.

అందుబాటులోకి తీసుకొస్తే మరింత మెరుగ్గా..

ప్రస్తుతం సుమారు 10 మంది టెక్నీషియన్లు అందించాల్సిన సేవలు అయిదుగురుతో నెట్టుకొస్తున్నారు. రేడియోగ్రాఫర్లు ఇద్దరు ఉన్నా ఒకరు పూర్తిగా జీజీహెచ్‌కే పరిమితమయ్యారు. అత్యవసరంగా ఈ విభాగాలకు ఇంకొంతమందిని నియమించాల్సిన అవసరముంది. వీరితో పాటు ఇప్పటికి అందుబాటులోకి రాని బయోకెమిస్ట్రీ, ఫార్మాసిస్టుల నియామకం చేపట్టాలి. పూర్తిస్థాయి సిబ్బందితో బాధితులకు మెరుగైన సేవలు అందించే అవకాశముంటుంది. జిల్లా ప్రజలందరికి ఉపయోగపడే కంద్రం అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిపెట్టాలి.

టీ-హబ్‌లో ఇప్పటి వరకు అందించిన సేవల వివరాలు ఇలా..

సేవలు పొందిన బాధితులు: 20,456
సేకరించిన నమూనాలు: 35,703
వివిధ రకాల పరీక్షలు: 63,090
పారామీటర్స్(ఆయా పరీక్షల్లోని వివరాలు): 3,36,879
నమూనాలు పంపిస్తున్న ఆరోగ్యకేంద్రాలు: 28ఇప్పటి వరకు ఆయా కేంద్రాల నుంచి నమూనాలు వచ్చినరోజులు: 2,295

# దూరం తగ్గేలా.. ఇక్కట్లు తొలగేలా

మంచిర్యాల : పోలీసు శాఖకు ఆర్ఎఫ్ఎస్ఎల్ (రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ) కీలకం. హత్యలు, ఆత్మహత్యలపై అనుమా నాలు ఉంటే సంబంధిత నమూనాలతో ఫలితాలు తెలుసుకోవడంలో ల్యాబ్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. అలాంటి ఈ కేంద్రాన్ని జిల్లాలో ఏర్పాటు చేసేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం జిల్లాలో పలు భవనాలు పరిశీలించారు.

ఆర్ఎఫ్ఎస్ఎల్ ఏర్పాటు అనేది ప్రస్తుతం పరిశీలనలో ఉన్నా.. జిల్లాకు అత్యవసరం. మంచిర్యాలలో సంబంధిత కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొస్తే జిల్లాతోపాటు కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు ప్రయోజనం చేకూరుతుంది. శవపంచనామా అనంతరం నమూనాలు కరీంనగర్‌కు తరలించడం, ఫలితాల కోసం నెలల తరబడి ఎదురుచూడటం ఇబ్బందిగా మారింది. దీంతో కేసుల పరిష్కారం ఆలస్యమవుతోంది. ప్రస్తుతం నమూనాలు కరీంనగర్‌కు పంపిస్తుండటం, ఉమ్మడి మూడు జిల్లాలకు చెందిన స్టేషన్లకు ఇదే దిక్కు కావడంతో సేవలు ఆలస్యమవుతున్నాయి. మంచిర్యాలతో పాటు కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని పోలీస్‌స్టేషన్లకు దూరభారం తగ్గించి, ఇబ్బందులు తొలగించి, సేవలు వేగవంతం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపె ట్టినట్లు సమాచారం. నూతనంగా మరో కేంద్రం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇక్కడ అనుకూలమైన ప్రాంతం, భవనాలకు కసరత్తు చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది.

పలు భవనాల పరిశీలన..?

ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇటీవల జిల్లాలోని పలువురు పోలీసు



అధికారులు సంబంధిత కేంద్రానికి అనుకూలమైన భవనాలు వెతుకుతున్నట్లు తెలిసింది. జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ క్వార్టర్స్‌తో పాటు సీసీసీలోని ఖాళీగా ఉన్న సీఐఎస్ఎఫ్ క్వార్టర్స్ పరిశీలించడంతో పాటు ఆయా భవనాల వివరాలను ఉన్నతాధికారులకు పంపించారు. అధికారులు సానుకూలంగా వ్యవహరించి ఏర్పాటుకు మొగ్గుచూపితే రెండు జిల్లాలకు వందల కిలోమీటర్ల దూరభారం తగ్గి పంపించిన నమూనాల ఫలితాలు త్వరగా వచ్చేందుకు అవకాశముంటుంది. సేవలు మెరుగుపడి, కేసుల పరిష్కారం మరింత వేగవంతమవుతుంది.

జిల్లాల వారీగా పోలీసు స్టేషన్లు
మంచిర్యాల: 41
కుమురంభీం ఆసిఫాబాద్: 17

కంకర తేలి.. అధ్వానంగా మారి

మండలంలోని నాగారం గ్రామం నుంచి బయ్యారం గ్రామం వరకు బీటీ రహదారి అధ్వానంగా మారింది. జిల్లెడ, నాగారం గ్రామాల మధ్యలో 2 కి.మీ. మేర కంకర పూర్తిగా బయటపడింది. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రారంభించారు.. పుస్తకాలు మరిచారు

దండేపల్లి మండలం తాళ్లపేటలో యువతలో పఠనాసక్తి పెంపొందించడానికి రూ.5 లక్షల నిధులతో గ్రంథాలయ భవనం నిర్మించారు. అయిదు నెలల కిందట అదనపు పాలనాధికారి రాహుల్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రారంభించారు. పుస్తకాలు గ్రంథాలయానికి చేరక నిరుపయోగంగా మారింది. పుస్తకాలను పంపిణీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# డిప్యుటెన్షన్

హైదరాబాద్: జీహెచ్ఎంసీలో అధికారుల నియామకాలపై నియంత్రణ కొరవడింది. ఉన్నతాధికారులు మారినప్పుడల్లా.. కింది స్థాయిల్లో కొత్త ముఖాలు వస్తున్నాయి. ఇతర శాఖల నుంచి తీసుకొచ్చి మరీ పోస్టింగులు ఇస్తున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ముందు.. ఏడుగురు డిప్యూటీ కలెక్టర్లు, ఓ ఫైనాన్స్ అధికారి జీహెచ్ఎంసీలో పోస్టింగు పొందడమే ఇందుకు నిదర్శనం. విద్యుత్తు, అటవీ, వైద్య ఆరోగ్య శాఖల నుంచి డిప్యుటేషన్లపై వచ్చిన చాలామంది నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయా అధికారులతో జీహెచ్ఎంసీపై ఆర్థిక భారం పడుతోందని, చాలామంది పనిచేయకుండా జీతాలు, సౌకర్యాలను అనుభవిస్తున్నారని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వైద్యాధికారుల వసూళ్లు

జీహెచ్ఎంసీలో పారిశుద్ధ్యం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల మంజూరు, హోటళ్లలో తనిఖీలు, పరిశుభ్రత, ఇతరత్రా విధులు నిర్వర్తించేందుకు.. వైద్య ఆరోగ్యశాఖ నుంచి డాక్టర్లు డిప్యూటేషన్లపై వస్తుంటారు. గరిష్ఠంగా ఐదేళ్లు పని చేయొచ్చు. తర్వాత మాతృసంస్థకు వెళ్లాల్సిందే. ప్రస్తుత కుత్బుల్లాపూర్ సహాయ వైద్యాధికారి పదేళ్లుగా కొనసాగుతున్నారు. ఖైరతాబాద్ సర్కిల్‌లో పనిచేస్తున్నప్పుడు ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయనను కమిషనర్ మాతృ సంస్థకు బదిలీ చేయాలని నిర్ణయిస్తే అదనపు కమిషనర్ కలుగజేసుకుని బదిలీతో సరిపెట్టారనే వాదన ఉంది. అదే అదనపు కమిషనర్ పలువురు




శానిటరీ సూపర్‌వైజర్లను మాతృసంస్థకు పంపిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఈ క్రమంలో రూ.లక్షల చేతులు మారాయనే విమర్శలున్నాయి.

హోటల్ యజమాని నుంచి లంచం తీసుకుంటూ అనిశాకు దొరికిన మరో అధికారి మళ్లీ జీహెచ్ఎంసీలో సహాయ వైద్యాధికారిగా చేరారు. శేరిలింగంపల్లి సర్కిల్‌లో పారిశుద్ధ్య కార్మికుల కొలువులను అమ్ముకున్న మరో అధికారి, ప్లాస్టిక్ కవర్లు ఉపయోగిస్తున్నారని దుకాణాలకు రూ.లక్షల్లో నకిలీ రసీదులు ఇచ్చి.. డబ్బు వసూలు చేసిన ముషీరాబాద్ సర్కిల్ వైద్యాధికారి, తదితరులు విధుల్లో కొనసాగుతూనే ఉన్నారు. కొందరు వైద్యులు భారీగా ముడుపులు ఇచ్చి డిప్యుటేషన్‌పై వస్తున్నారని, వైద్య ఆరోగ్యశాఖ నుంచే ఈ ముడుపుల పరంపర మొదలవుతుందని ఉద్యోగులు వాపోతున్నారు.

నియామకాల్లో అసమానతలు

గ్రేటర్‌లో 30 సర్కిళ్లు, ఆరు జోన్లు ఉన్నాయి. బయటి నుంచి వచ్చిన అధికారులను సర్కిళ్ల ఉప కమిషనర్లుగా నియమించారు. ఇటీవల ఓ డిప్యూటీ కలెక్టర్, ఫైనాన్స్ అధికారి ఉప కమిషనర్‌గా బాధ్యత తీసుకోవడం గమనార్హం. గత ప్రభుత్వ హయాంలో చేనేత, జౌళి శాఖకు చెందిన ఉన్నతాధికారి చాలా కాలం జీహెచ్ఎంసీలో జోనల్ కమిషనర్‌గా పనిచేశారు. నిబంధనలకు విరుద్ధంగా 12 మంది సూపరింటెండెంట్లు సహాయ మున్సిపల్ కమిషనర్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని.. ఇతరత్రా ఫిర్యాదులు ఉన్నాయి.

# పల్లెల్లో అంతర్జాల సేవలకు మంగళం

పెద్దపల్లి : పల్లెల్లో అంతర్జాల సేవలు విస్తరించేందుకు గత ప్రభుత్వం చేపట్టిన టీ ఫైబర్ విధానం అస్తవ్యస్తంగా మారింది. మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా కేబుళ్లను అనుసంధానించారు. ఇంటింటికీ నెట్ కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ కార్యాలయాలకు కనెక్షన్ ఇచ్చేందుకు పంచాయతీ భవనాలపై సౌర విద్యుత్తు ఫలకాలు, ఇతర యంత్రాలను సమకూర్చారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా పరికరాలు వృథాగా దర్శనమిస్తున్నాయి. కొత్త ప్రభుత్వం దృష్టి సారిస్తే పల్లెలకు ఇంటర్నెట్ సౌకర్యం సులభతరం కానుంది.

భగీరథ పైపునకు అనుసంధానం

జిల్లాలోని 266 గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ పథకంలో 1034.01 కి.మీ ప్రధాన, 2045.35 కి.మీ పొడవునా నిర్మించిన అంతర్గత పైపులైన్‌లో నెట్ తీగలను అనుసంధానించారు. ముందుగా ప్రభుత్వ కార్యాలయాల్లో కనెక్షన్ ఇచ్చారు. సాంకేతిక సమస్యతో సేవలు వినియోగించడం లేదు. ప్రత్యామ్నాయంగా ఇతర కనెక్షన్ తీసుకుంటున్నారు. పైపులైన్లు పగుళ్లు ఏర్పడి కేబుళ్లు దెబ్బతింటున్నాయి. చాలా ఊళ్లకు ఇంటర్నెట్ కేబుళ్లు పూర్తి స్థాయిలో లేవు. ఇరుకుగా ఉన్న



పంచాయతీల్లోని పరికరాలు సిబ్బంది విధుల నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్నాయి.

దృష్టిసారిస్తేనే సేవలు

జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కొరవడింది. దెబ్బతిన్న కేబుళ్ల మరమ్మతు మరిచిపోతున్నారు. సౌర విద్యుత్తు ఫలకలు, ఇతర యంత్రాలపై నిర్వహణపై పంచాయతీలకు సరైన సమాచారం లేక పట్టించుకోవడం లేదు. ప్రయోగాత్మక సేవల్లో లోపాలు తలెత్తడంపై ఉన్నతాధికారులు దృష్టిసారించడం లేదు. టీ ఫైబర్ సేవల పర్యవేక్షణపై ప్రభుత్వ శాఖలకు ఎలాంటి బాధ్యత లేకపోవడంతో సమస్యగా మారింది. పల్లెల్లో అసంపూర్తిగా వదిలేసిన పైపులైన్ తీగలు సరి చేయడంలో నిర్లక్ష్యం నెలకొంది. అంతర్జాల సేవల నిర్వహణపై సమీక్షించడంలేదు. చాలా చోట్ల భగీరథ పైపులైన్లలో అనుసంధానించిన కేబుళ్లు ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది.

# అందితే ప్రోత్సాహం.. అన్నదాత సంబురం



తాండూరు: తెలుగు వారి అతి పెద్ద పండుగ.. సంక్రాంతి. ఈసారి జిల్లా వాసులకు ఎంతో ప్రత్యేకత ఉంది. ఎందుకంటే రాష్ట్ర సీఎం, స్పీకర్ ఇద్దరూ జిల్లాకు చెందిన వారే కావడం విశేషం. ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వం సాయంపై ఎంతో ఆశలు పెంచుకుంటున్నారు. అందుకు తగినట్లుగా ప్రభుత్వం అండగా నిలవాలి. ఇంటింటా సంక్రాంతి సంబురాలు నిరంతరం కొనసాగేలా చూడాలి.

వ్యవసాయమే ఆధారం..

వికారాబాద్ జిల్లా పూర్తి వ్యవసాయ నేపథ్యం కలిగినది. తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో కలిపి మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా 86.52 శాతంగా ఉంటే పట్టణ జనాభా 13.48 శాతంగా ఉంది. ఎన్నికల వేళ నేతలు ప్రకటిస్తున్న హామీలపై రైతన్నలు ఎన్నో ఆశలు పెట్టుకుంటున్నారు.

ఇవీ చేయాల్సినవి..

గిడ్డంగులు, శీతల గిడ్డంగులు నిర్మించాలి. ఇవి లేక ఉత్పత్తులను నష్టాలకు విక్రయించాల్సి వస్తోంది.

భూసార కేంద్రాలను పెంచాలి.

పొలాల వద్ద కల్లాలను నిర్మించాలి.

పాడి, పౌల్ట్రీ, మత్స్య, మేకలు, పందులు, కుందేళ్ల పెంపకం వంటి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపై రైతులను ప్రోత్సహించాలి. తద్వారా రైతుకు ఆర్థికంగా మేలు కలుగుతుంది.

సంప్రదాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను నేరుగా విక్రయించే కంటే మినీ యూనిట్లను ఏర్పాటు చేయించి పప్పు, నూనె, బియ్యం ఉత్పత్తి తదితరాలను ప్రోత్సహించాలి.

పంటల వ్యయానికి తగ్గట్టు మద్దతు ధరలు పెరగాలి. మద్దతు ధరలు సక్రమంగా లేక రైతులకు గిట్టుబాటు కావడంలేదు.

ప్రధాన విపణుల్లో ఈ-నామ్ అమల్లో ఉన్నా దేశంలోని వివిధ రాష్ట్రాల వ్యాపారులు పోటీ పడే పరిస్థితి లేక ధరలు నిరాశజనకంగా ఉంటున్నాయి. ఈ-నామ్‌ను విస్తృతం చేయాలి.

చిరుధాన్యాల డిమాండ్ గుర్తించండి

జిల్లాలో ఒకప్పుడు పప్పుధాన్యాలు, చిరుధ్యాలను ఎక్కువగా పండించే రైతులకు కొంత కాలంగా ప్రోత్సాహం కరవైంది. దీంతో కందులు, పెసలు, మినుములు, జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు, అరికెలు తదితర పంటలను పరిమిత సంఖ్యలోనే సాగు చేస్తున్నారు. దిగుబడులు లేక పోవడంతో దేశవ్యాప్తంగా వీటికి డిమాండ్ పెరిగింది.

రూ.7000 మద్దతు ధర ఉన్న క్వింటాలు కందులు రూ.10వేల దాకా అమ్ముడు పోతున్నాయి.

జొన్నలు రూ.6000 ధర పలుకుతున్నాయి. మిగిలిన వాటి ధరలు కూడా అలాగే ఉన్న నేపథ్యంలో రైతులు సాగును పెంచాలి.

మొత్తం జనాభా.. 12 లక్షలు రైతులు..2.50 లక్షలు వానాకాలం, యాసంగి సాగు భూమి.. 5.90 లక్షల ఎకరాలు

# స్వచ్ఛతలో మేటి



కోరుట్ల : కేంద్ర ప్రభుత్వం 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ మిషన్‌ను దేశమంతటా జాతీయ ఉద్యమంగా ప్రారంభించింది. అప్పటి నుంచి ఏటా పట్టణాల్లో స్వచ్ఛతను పెంపొందించేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన రహిత పట్టణంగా, ఎప్పటికప్పుడు సేకరించిన వ్యర్థాలను శుద్ధీకరిస్తూ కోరుట్ల పట్టణం స్వచ్ఛతలో మేటిగా నిలుస్తోంది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంతో కేంద్ర ప్రభుత్వ అవార్డులను సొంతం చేసుకుంది. కోరుట్ల పట్టణంలో మొత్తం 85,000 జనాభా ఉండగా, 22,115 గృహాలు ఉన్నాయి. ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించి శత శాతం మరుగుదొడ్లు గల పట్టణంగా నిలిచింది. పట్టణంలో 8 ప్రజా మరుగుదొడ్లను నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డిని మూడేళకోసారి శుభ్రపరిచి వెలువడ్డ వ్యర్థాలను శుద్ధి చేసేందుకు ఏసుకోనిగుట్ట వద్ద ఎస్ఎఫ్‌టీపీ ప్లాంటు నిర్మించారు. ఈ ప్లాంటులో మానవ వ్యర్థాలను శుద్ధి చేసి ఎరువుగా తయారు చేసి మొక్కలకు వినియోగిస్తున్నారు. మరుగుదొడ్లను శుభ్రం చేయించుకునే వారి కోసం మున్సిపల్ కార్యాలయంలో 14420 టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేశారు. ఈ నంబర్‌కు ఫోన్ చేస్తే మున్సిపల్ అధీనంలో ఉన్న నాలుగు వాహనాల్లో ఏదో ఒకదానిని వెంటనే పంపించి మరుగుదొడ్లను శుభ్రం చేసి ఎస్ఎఫ్‌టీపీ ప్లాంట్‌కు తరలిస్తారు.

ఓడీఎఫ్ంంగా..కోరుట్ల పట్టణంలో ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి, ప్రజా అవసరాల కోసం ప్రజామరుగుదొడ్లను అందుబాటులోకి తేవడంతో బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన రహిత పట్టణంగా నిలిచింది. వ్యక్తిగత, ప్రజా మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకునేలా క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్ అవగాహన సదస్సులు నిర్వహించారు. విద్యార్థులతో ర్యాలీలు, కూరగాయల మార్కెట్‌లో, కళాశాలల్లో, ప్రజలకు అవగాహన కల్పించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం కోరుట్ల బల్దియాకు ఓడీఎఫ్ం అవార్డు అందజేసింది. 2014 నుంచి 2020 వరకు ఓడీఎఫ్, 2021, 2022, 2023 వరుసగా ఓడీఎఫ్ంం ర్యాంకులను సాధించింది.స్వచ్ఛ సర్వేక్షణ్-2022 పోటీల్లో అత్యంత తొందరగా అభివృద్ధి చెంవుతున్న పట్టణంగా కోరుట్ల నిలిచింది. దీంతోపాటు 2023లో పట్టణంలోని పురాతన కోనేరు(మెట్లబావి)ని అభివృద్ధి పరిచి పట్టణంలో పర్యాటక ప్రాతంగా తీర్చిదిద్దుతున్నందున కోరుట్లకు 'ఇండిగ్లోబుల్-2023' అవార్డును గతేడాది నవంబర్‌లో ప్రకటించింది.కేంద్ర ప్రభుత్వ పటణాభివృద్ధి శాఖ, స్వచ్ఛ సర్వేక్షణ్-2023 అవార్డులను ఇటీవల ప్రకటించింది. ఇందులో దక్షిణ భారత దేశం నుంచి మొత్తం 201 పట్టణాలు పోటీపడ్డాయి. 'సౌత్ జోన్ క్లీనెస్ట్ సిటీ'గా కోరుట్ల పట్టణం 6వ స్థానంలో నిలిచింది. మొత్తం 9500 మార్కులకు గాను 5978 మార్కులు సాధించింది. పట్టణంలో నిత్యం ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడం, తడి చెత్తను ఎరువుగా మార్చడం, ఎండిన చెత్తను శుద్ధి చేయడం, ఇంటింటికీ వ్యకిగత, ప్రజా మరుగుదొడ్లను శుభ్ర పరచడం, బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన నిషేధం, సిటిజన్ ఫీడ్‌బ్యాక్, ఇతర అంశాలను తీసుకుని ర్యాంకు ప్రకటించారు.

# పల్లెవెలుగుల జాడేది.!

మునుగోడు : మారుతున్న కాలానికి అనుగుణంగా కంకర రోడ్లు కాస్తా బీటీ రహదారులుగా మారాయి. కానీ అందుకు తగ్గట్లుగా బస్సు సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. రోడ్లు బాగా ఉన్న ప్రతి గ్రామానికి పల్లెవెలుగు బస్సులు నడపాల్సి ఉన్నా.. వాటి జాడలేకపోవడంతో ఆటోలే దిక్కవుతున్నాయి. నేటికీ చాలా గ్రామాలకు బస్సులు రాకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఆయా గ్రామాల మహిళలకు అందని ద్రాక్షగా మారింది.మూడు మండలాలకు..

మునుగోడు నియోజకవర్గ కేంద్రం నుంచి చండూరు మండలానికి 14 కి.మీ. దూరం ఉంటుంది. ప్రస్తుతం చండూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. ఈ రెండు మండలాలకు మధ్య రెండు వరుసల రహదారి ఉన్నా ఈ మార్గంలో ఎలాంటి బస్సు సౌకర్యం లేకపోవడం గమనార్హం. ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్, ఎస్టీవో కార్యాలయం ఇలా ఏదైనా పనినిమిత్తం చండూరుకు వెళ్లాలంటే ఆటోలో వెళ్లాల్సిందే.మునుగోడు నుంచి నార్కట్‌పల్లి మండలానికి వ్యవధి 20 కిలోమీటర్లు. రెండింటి మధ్య రెండు వరుసల రహదారి ఉన్నా.. బస్సు సౌకర్యం కల్పించలేదు.

మునుగోడు నుంచి చిట్యాల మండలానికి 20 కిలోమీటర్ల దూరం ఉంటుంది.



ఈ మండలాల మధ్య రెండు వరుసల రహదారి వేసినా.. బస్సు సౌకర్యం కల్పించలేదు. ఇక్కడ ఆటో సౌకర్యం అంతంతా మాత్రంగానే ఉంటుంది. ఏదైనా అవసరం నిమిత్తం చిట్యాలకు వెళ్లాలంటే నల్గొండకు వెళ్లి అక్కడి నుంచి వెళ్లాల్సిందే. ఈ మండలాలకు ఆర్టీసీ బస్సులు రాకపోకలు లేక ఉచిత ప్రయాణానికి గ్రామీణ మహిళలు దూరంగా ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారుల్లో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# 30 గ్రామాల ఇక్కట్లు.. పట్టేదెవరికి..!

హైదరాబాద్: అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికాక ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఏడాదిలో పూర్తి కావలసిన పనులు ఏళ్లు గడుస్తున్నా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది.. ధారూర్ వంతెన.

గుత్తేదారులు మారుతున్నారు తప్ప..

గత 2016లో కురిసిన భారీ వర్షాలకు దోర్నాల్, ధారూర్ స్టేషన్ గ్రామ సమీపంలో మెథడిస్టు జాతర ప్రాంగణం దగ్గర వంతెన కొట్టుకుపోయింది. దీంతో రాస్నం, పగిడియాల్, నాగారం, గురుదోట్ల, అంపల్లి, మోమిన్‌కలాన్ తదితర 30 గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచి పోయాయి. అప్పట్లో వాగు దాటే క్రమంలో ఓ వ్యక్తి ప్రాణాలు సైతం కోల్పోయాడు.

2018లో వంతెన నిర్మాణం కోసం రూ.4.70 కోట్లు మంజూరు చేశారు. పనులు చేపట్టిన గుత్తేదారు కొంత వరకు పూర్తిచేసి వదిలేశారు. గుత్తేదారు నిర్లక్ష్యమని మరొకరికి పనులు అప్పగించారు. చేపట్టిన రెండో గుత్తేదారు పిల్లర్లకే పరిమితం చేసి ఏవో కారణాలు చెప్పి



నిలిపివేశారు. దీంతో ప్రజల నుంచి ఒత్తిడి రావడంతో మరో గుత్తేదారుకు అప్పగించారు. త్వరగా వంతెన నిర్మాణం పూర్తయి తమ కష్టాలు తీరుతాయని భావించిన ప్రజలకు నిరాశే మిగులుతోంది. ఏళ్లుగా వర్షాకాలంలో అవస్థలు పడుతున్న సకాలంలో పనులు పూర్తి చేయడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

వరద వస్తే, ప్రమాదాలు జరిగితే అధికారులు, ప్రజా ప్రతినిధులు హడావిడి చేస్తారు. త్వరగా వంతెన పనులు పూర్తిచేసి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని హామీలు ఇస్తారు. తర్వాత ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన నిర్మాణం త్వరగా పూర్తిచేసి రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. తద్వారా ప్రజలకు ఎంతో మేలు చేసినట్లవుతుంది.

# బోరుబావులు.. తీర్చేను అవసరాలు!

గుర్రంపోడు : జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఏఎంఆర్పీ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ఎడమకాల్వల కింది ఆయకట్టు ఈసారి పూర్తిగా బోరుబావుల కిందే ఆధారపడింది. కృష్ణానది నీటి లభ్యతపై ఆధారపడిన ఈ రెండు ప్రాజెక్టుల్లో నీటిమట్టం అట్టడుగుకు పడిపోయిన దృష్ట్యా ఖరీఫ్ సీజన్‌లో పంటకు సాగునీరందే పరిస్థితులు లేకపోవటంతో చాలామంది రైతులు తమ పంటభూములను పడావు పెట్టుకున్నారు. అయితే రబీసీజన్‌లో కూడా నీటిలభ్యత లేదని నిర్ధారించుకుని బోర్లువేసి పంట సాగుచేసేందుకు సన్నద్ధమయ్యారు.అన్నింటా అంతే..నాగార్జునసాగర్ ఎడమకాల్వ కింద ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండులక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా ఏఎంఆర్పీ కింద జిల్లాలో లక్షన్నర ఎకరాల్లో ఆయకట్టు ఉంది. రెండు ప్రాజెక్టులూ కృష్ణానదిపైనే ఆధారపడినందున ఈసారి ఆయకట్టుకు కాల్వల ద్వారా సాగునీరు లేదు. అన్ని భూములు ఒకేసారి పడావు ఉంచటం ఇష్టంలేని కొంతమంది రైతులు పెసర, మినుములు వంటి అపరాల సాగు చేపట్టారు. అవి కూడా ఒకటిరెండు తడులు నీరివ్వాల్సిన పరిస్థితుల నేపథ్యంలో ప్రతి రైతు కనీసం బోరుద్వారా నీరిచ్చేందుకు మాత్రమే అవకాశం ఉంది. ఒక్కోబోరు వేయటానికి ప్రతిరైతుకు రూ.యాభైవేల నుంచి రూ.లక్షవరకూ ఖర్చవుతోంది. ఇక పైపులైన్ల ఖర్చు అదనం. చాలామంది రైతులు పదులసంఖ్యలో బోర్లు వేసి విఫలమైనవారూ కనిపిస్తున్నారు. బోరు పడితే కరెంటు కనెక్షన్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. కొందరికి కరెంటు లైన్లు దగ్గరగా ఉండగా చాలామందికి దూరంగా ఉండటంతో స్తంభాలు వేసేందుకు అదనపు ఖర్చవుతోంది. కాల్వల్లో నీరు వదిలినా..



ఉమ్మడి జిల్లాలో మరో ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టు ఎస్ఆర్ఎస్పీ కింద సుమారు రెండున్నర లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈసారి ఖరీఫ్‌కు నీటిని ఇవ్వగలిగినప్పటికీ రబీ సీజనుకు వచ్చేసరికి నీటికొరత ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానకాల్వలో నీరువదిలినా అవి కాల్వల మొదట్లో ఉన్న భూములకే సరిపోతున్నాయని, సగానికిపైగా పంటభూములకు సాగునీరు రావటం లేదని రైతులు చెబుతున్నారు. దీంతో రైతులు బోరుబావుల వైపు దృష్టిసారిస్తున్నారు. బోరు ఉంటే కనీసం కూరగాయలనైనా సాగుచేసుకోవచ్చని, కుటుంబాన్ని పోషించుకోవచ్చన్న అభిప్రాయం రైతుల్లో వ్యక్తం అవుతోంది. ఏఎంఆర్పీ కింద ఖరీఫ్‌లోనూ నీరు లేకపోవటంతో దాదాపు అన్ని పంటభూములూ పడావుపడి ఉన్నాయి. అయితే ఇక్కడ గతంలో వేసుకున్న బోర్లే అధికంగా ఉండటం రైతులకు కొంత ఊరటనిచ్చే అంశం.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

కృష్ణానదిలో నీటి లభ్యత లేనందున వచ్చే వేసవిలో తాగునీటి అవసరాలు కూడా తీర్చాల్సి ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి కొంతనీటిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుంది.కున్‌రెడ్డి నాగిరెడ్డి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి





అమరావతి: దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు నందమూరి తారక రామారావు అని తెదేపా అధినేత చంద్రబాబు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఆయనను స్మరించుకున్నారు. "ఒకే ఒక జీవితం.. రెండు తిరుగులేని చరిత్రలు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ అనే ఆయుధాలతో ఒక రైతుబిడ్డ సాధించిన అద్వితీయ విజయానికి ప్రతీక ఎన్టీఆర్. తెలుగునాట నిరుపేదకు రామరాజ్య సంక్షేమాన్ని అందించిన మానవతావాది.. తెలుగు జాతికి తరతరాలకు సరిపడా ఖ్యాతిని వారసత్వంగా ఇచ్చిన వెలుగు ఆయన. పేదరికం లేని, కులమతాలకు అతీతమైన సమ సమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యం కావాలి. బలహీన వర్గాల అణచివేత, పేదలను ఇంకా పేదలుగా మారుస్తున్న పాలన, సమాజంలో ఏ ఒక్కరికీ దక్కని భద్రతతో తెలుగునేల అల్లాడుతున్న ఈ వేళ.. రామరాజ్య స్థాపనకు మనందరం కదలాలి. అందుకే 'తెలుగుదేశం పిలుస్తోంది.. రా.. కదలిరా' అని ఆనాడు ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు స్ఫూర్తిగా.. నేను 'రా... కదలిరా' అని పిలుపునిచ్చాను. తెలుగు ప్రజలారా! రండి.. ఆనాటి రామన్న రాజ్యాన్ని తిరిగి సాధించుకుందాం. ఎన్టీఆర్‌కు అసలైన నివాళి అర్పించుదాం" అని పిలుపునిచ్చారు.

**కారణ జన్ముడికి జోహార్లు** : తెలుగుజాతి ఖ్యాతి, మహానాయకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నా. కోట్లాది హృదయాల్లో కొలువైన కారణ జన్ముడికి జోహార్లు.

**– నారా లోకేశ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి**

## 'రామమందిరం'పై పోస్టల్ స్టాంప్‌లు.. విడుదల చేసిన మోదీ



దిల్లీ: అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ గురువారం రామమందిరంపై స్మారక పోస్టల్ స్టాంప్‌లను విడుదల చేశారు. రామమందిరం, గణనాథుడు, హనుమంతుడు, జటాయువు, కేవత్‌రాజ్, శబరిమాతపై మొత్తం ఆరు స్టాంప్‌లను విడుదల చేశారు. అయోధ్య ఆలయ ఆకృతి, మందిరం ఆవరణలోని కళాఖండాలు, సూర్యభగవానుడు, సరయూ నది ప్రతిబింబించేలా వీటిని డిజైన్ చేశారు. 'మంగళ్ భవన్ అమంగళ్ హరి' అనే కవిత్వాన్ని కూడా ముద్రించారు. దీంతో పాటు శ్రీరాముడిపై ప్రపంచవ్యాప్తంగా విడుదలైన స్టాంపులతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. 48 పేజీల ఈ బుక్‌లో 20 దేశాలకు పైగా విడుదల చేసిన స్టాంప్‌లను పొందుపర్చారు. అమెరికా, న్యూజిలాండ్, సింగపూర్, కెనడా, కాంబోడియా దేశాలు సహా ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు శ్రీరాముడిపై స్మారక స్టాంప్‌లను విడుదల చేశాయి.

**అయోధ్య వాతావరణం కోసం ప్రత్యేక పేజీ..** రామమందిరం ప్రారంభం నేపథ్యంలో దేశవిదేశాల నుంచి భక్తులు అయోధ్యకు పోటెత్తుతున్నారు. ఈ క్రమంలోనే అక్కడి వాతావరణాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేందుకు వీలుగా భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ప్రత్యేక పేజీని ప్రారంభించింది.




దిల్లీ: బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ల స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడటంపై భారత్ సున్నితంగా స్పందించింది. ఇది పూర్తిగా ఇరాన్, పాక్ అంతర్గత వ్యవహారమని వ్యాఖ్యానిస్తూనే.. ఆత్మరక్షణలో భాగంగా కొన్ని దేశాలు తీసుకునే చర్యలను అర్థం చేసుకోగలమని విదేశాంగ కార్యదర్శి రణ్‌ధీర్ జైస్వాల్ అన్నారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోదని తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఎప్పటికీ రాజీ ఉండదని స్పష్టం చేశారు. 2019 ఫిబ్రవరిలో కశ్మీర్‌లో పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌లోని బాలాకోట్‌లో జైషే ఉగ్రస్థావరాలపై భారత్ వైమానిక దాడులు చేసిన విషయం తెలిసిందే. బలూచిస్థాన్‌లోని 'జైష్ అల్ అదిల్' మిలిటెంటు గ్రూపునకు చెందిన రెండు స్థావరాలపై ఇరాన్ దాడి చేయగా, దీన్ని పాక్ తీవ్రంగా పరిగణించింది.

తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించింది. నిరసనగా ఇరాన్ దౌత్యవేత్తకు పాకిస్థాన్ సమన్లు జారీ చేసింది. మిలిటెంట్ల అక్రమ కార్యకలాపాలపై తమతో స్పందించడానికి ఎన్నో మార్గాలుండగా దాడులను ఎంచుకోవడం సరికాదని అభిప్రాయపడింది.

## ఎన్టీఆర్ వ్యక్తి కాదు.. ప్రభంజనం: పురందేశ్వరి



విజయవాడ: నందమూరి తారకరామారావు వ్యక్తి కాదని.. ఒక ప్రభంజనమని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని పటమట సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. "ఎన్టీఆర్ తెలుగు కళామతల్లి ఆశీర్వాదం పొందారు. సంక్షేమం అనే పదానికి మారుపేరు ఆయనది. ఆకలితో అలమటిస్తున్న ఎందరో పేదల్ని రూపాయికి బియ్యంతో ఆదుకున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తెలుగువారు ఆత్మగౌరవంతో తలెత్తుకోగలుతున్నారంటే దానికి కారకులైన వారిలో ఎన్టీఆర్ ఒకరు. అందుకే ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారు" అని అన్నారు.

## పేదలకు పక్కా ఇల్లు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది: దేవినేని ఉమా




విజయవాడ: నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం గొల్లపూడి వన్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, కేశినేని శివనాథ్ (చిన్ని), పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మీడియాతో మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడని, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం రెండు రూపాయల పథకం తీసుకువచ్చారని కొనియాడారు. పేదలకు పక్కా ఇల్లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దని, సంక్షేమ పథకాల ఆరాధ్యుడు నందమూరి తారక రాముడని వ్యాఖ్యానించారు. ఎనిమిదిన్నర ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్.. 14 ఏళ్ళు సీఎంగా చంద్రబాబు నాయుడు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లారన్నారు. తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడిగా యువగళం ద్వారా నారా లోకేష్ యువతరాన్ని కదిలిస్తున్నారని దేవినేని ఉమా అన్నారు. దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వైఫల్యం చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. త్వరలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కలిసి ఒక పెద్ద బహిరంగ సభలో ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటిస్తారన్నారు. తెలుగుదేశం, జనసేన కలిసి ముందుకెళ్లాలని, చంద్రబాబు నాయుడే ఈ రాష్ట్రాన్ని మళ్లీ కాపాడగలరని దేవినేని ఉమామహేశ్వరరావు ఆకాంక్షించారు. కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ ఎన్టీ రామారావు పెట్టిన తెలుగుదేశం పార్టీలో ఉన్నందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు గర్వపడతారని, కార్యకర్తలు, నాయకులు ఉండంతో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిలిచిన పార్టీ తెలుగుదేశమని అన్నారు. అన్న ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గ్రామ గ్రామాన ఆ యుగపురుషుడికి నివాళులర్పిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ మొదలు పెట్టిన సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబు కొనసాగించారని, మరో మూడు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, రాష్ట్రానికి పూర్వవైభవం తెలుగుదేశం, జనసేనతోనే సాధ్యమని అన్నారు. పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో దేవినేని ఉమా కృషి మరిచిపోలేనిదని కొనియాడారు. ఈ ప్రాంత ప్రజలకు మూడు పంటలకు నీళ్ళిచ్చి రైతులకు సిరులు కురిపించిన గొప్ప నాయకుడు దేవినేని ఉమా అని కేశినేని చిన్ని వ్యాఖ్యానించారు.




## గుడివాడలో వైకాపా కవ్వింపు చర్యలు.. ఉద్రిక్తత

గుడివాడ గ్రామీణం: తెదేపా వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కృష్ణా జిల్లా గుడివాడలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. తెదేపా, వైకాపా కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. ఎన్టీఆర్‌కు నివాళులర్పించేందుకు వస్తున్న తెదేపా కార్యకర్తలు, నాయకులపై వైకాపా కార్యకర్తలు కవ్వింపు చర్యలకు దిగారు. రెండు పార్టీల కార్యకర్తలు పరస్పరం సవాళ్లు విసురుకున్నారు. ఈ సందర్భంగా తోపులాట జరిగింది. గుడివాడ నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జ్ వెనిగండ్ల రాము కిందపడి స్వల్పంగా గాయపడ్డారు. పోలీసుల జోక్యంతో కొంతసేపటికి ఉద్రిక్తత సద్దుమణిగింది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెదేపా ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించేందుకు పోలీసులు అనుమతి కోరారు. ఉదయం 11.30 గంటలకు పోలీసులు వారికి సమయం ఇచ్చారు. అదే సమయంలో వైకాపా ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో నివాళుర్పించేందుకు ఆ పార్టీ నేతలు బయలుదేరారు. ఈ క్రమంలో తెదేపా–వైకాపా కార్యకర్తలు పరస్పరం ఎదురుపడ్డారు. కొడాలి నాని సమక్షంలోనే వైకాపా కార్యకర్తలు కవ్వింపు చర్యలకు దిగారు. దీంతో తోపులాట జరిగింది.

కొంతసేపటి తర్వాత అక్కడి నుంచి ఎమ్మెల్యే వెనుదిరిగి వెళ్లిపోవడంతో ఇరువర్గాలు శాంతించాయి. అనంతరం తెదేపా నేతలు ఎన్టీఆర్ విగ్రహం వద్దకు వెళ్లి నివాళులర్పించారు. అంతకుముందు పోలీసులు తెదేపా ర్యాలీని అరగంట అడ్డుకున్నారు. పోలీసులతో వాదనకు దిగి తమకు అనుమతిచ్చిన సమయంలోనే ర్యాలీ నిర్వహిస్తామని ఆ పార్టీ నాయకులు పట్టుబట్టారు. కొడాలి నానికి అనుమతి ఇచ్చి.. తమను ఎందుకు అడ్డుకుంటున్నారని తెదేపా–జనసేన నేతలు పోలీసులను నిలదీశారు. ఆ వైఖరిని నిరసిస్తూ వెనిగండ్ల రాము రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు నివాళులర్పించి తీరుతామని తేల్చిచెప్పారు.

ఎన్నికల కోసం కొడాలి నాని పన్నే కుయుక్తులను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. "ఎన్టీఆర్ కుటుంబ సభ్యులనే తిట్టిన కొడాలి నానికి ఆయన పేరు తలచే అర్హత కూడా లేదు. యూట్యూబ్‌లో వ్యూస్ కోసం పాకులాడే వ్యక్తిగా నాని మారారు. గుడివాడలో వైకాపా పనైపోయింది. సాయంత్రం నిర్వహించే 'రా.. కదలి రా' సభకు పోలీసులు అడ్డంకులు సృష్టించడం తగదు. ఈ ప్రభుత్వం మరో రెండు నెలలు మాత్రమే ఉంటుందని గుర్తించి పోలీసులు పనిచేయాలి. ఎవరెన్ని కుట్రలు పన్నినా సభను విజయవంతం చేసి తీరుతాం" అని రాము చెప్పారు. 'రా.. రా కదలి రా..' సభ ఏర్పాట్లలో ఉన్న తమ కార్యకర్తలపై దాడి చేసి అడ్డుకోవాలనే కుట్రతో వైకాపా కవ్వింపు చర్యలకు దిగుతోందని తెదేపా నేతలు ఆరోపిస్తున్నారు.

## కన్నీరు తెప్పించావు.. జనసైనికుల లేఖలు చూసి పవన్ భావోద్వేగం




అభిమానులు, జనసైనికులు రాసిన కొన్ని లేఖలు తన మనసును కదిలించాయంటూ ట్విట్టర్ ద్వారా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించారు. వారు తనకు పంపిన లేఖలను పోస్ట్ చేస్తూ.. ఊహించని ఓటమి ఎదురైనా తన వెంట నడుస్తూ అండగా ఉన్నారంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఉదయం ఐర్లాండ్‌లో ఉన్న ఒక తెలుగు కార్మికుడి లేఖపై ట్వీట్ చేసిన పవన్ కళ్యాణ్.. తాజాగా మరో లేఖ ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఐర్లాండ్ కార్మికుడి లేఖకు స్పందిస్తూ.. "ఐర్లాండ్ దేశంలో 'ఓడ కళాసీ' గా పనిచేస్తున్న నా ప్రియమైన జనసైనికుడికి.. నీ ఉత్తరం అందింది, చదివిన వెంటనే, గొంతు దుఃఖంతో పూడుకుపోయింది.. కన్నీరు తెప్పించావు.. కార్యోన్ముఖుడిని చేశావు" అంటూ బదులిచ్చారు. మరో లేఖకు స్పందిస్తూ.. "ఈ లేఖ 2019 ఎన్నికలలో నా ఓటమి తర్వాత వ్రాయబడింది. కష్ట సమయాల్లో నాకు నిబద్ధత కలిగిన జనసైనికుల మద్దతు లభించినందుకు సంతోషంగా ఉంది. వారి పట్టుదల చూస్తుంటే వారెంత స్ఫూర్తిదాయకంగా ఉన్నారో నాకు అర్థమవుతోంది. ఈ లేఖ రాసిన గ్రూప్ లీడర్.. ఈ లేఖతో ఆగలేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం 'యుఎస్' నుండి వచ్చి, అభ్యర్థిని నిలబెట్టి, ఆచంట నియోజకవర్గం రామన్న పాలెం %వీుజ% స్థానంలో 144 ఓట్ల మెజారిటీతో గెలుపొంది విజయం సాధించాడు. మనమందరం భౌతికంగా ఒకరికొకరం దూరంగా ఉన్నప్పటికీ, మన హృదయాలు సామాజిక న్యాయం పట్ల అదే ఉత్సాహంతో మరియు నిబద్ధతతో ఉంటాయని చాటి చెప్పారు.." అని చెప్పుకొచ్చారు.

**ఐర్లాండ్ 'ఓడ కళాసి' పంపిన లేఖలో ఏముందంటే..**

"అన్నా,
కష్టాలు, కన్నీళ్లు, రుణాలు, దారుణాలు కారణాలుగా చూపిస్తూ..
నా దేశాన్ని వదిలి, విదేశాల్లో అవమానాల్లో ఆనందాలను వెతుక్కొనే నాలాంటి వాళ్ళెందరికో ఒక్కటే నీ మీద ఆశ! ఎక్కడో బొలీవియా అడవుల్లో అంతమైపోయింది అనుకున్న విప్లవానికి కొత్త రూపాన్ని ఒకటి కనిపెట్టకపోతావా?
సరికొత్త గెరిల్లా వార్ ఫెర్‌ని మొదలెట్టకపోతావా?
మనదేశాన్ని, కనీసం మన రాష్ట్రాన్నైనా మార్చుకోకపోతామా?
17 ఏళ్లుగా ఈ దేశంలో లేకపోయినా, దేశం మీద ప్రేమతో భారత పౌరసత్వాన్ని వదులుకోలేక ఎదురు చూస్తున్న నాలాంటి వాళ్లందరము..
మా కోసం నిలబడుతున్న నీకోసం బలపడతాం
2014– నిలబడ్డాం
2019– బలపడ్డాం
2024–బలంగా కలబడదాం!
కారు మీద ఎక్కేటప్పుడు జాగ్రత్త అన్నా.. కారుకూతలు కూసేవారిని పట్టించుకోకన్నా.. కారుమబ్బులు కమ్ముతుంటే..కార్యోన్ముఖిడివై వెళుతున్న నీకు ఆ మహాశక్తి అండగా ఉంటుందన్నా, పవర్‌స్టార్‌వే కదన్నా!
Common Man Protection Forceని ప్రకటించినప్పుడే నిన్ను హీరోగా చూడటం మానేశాను. నువ్వు రాష్ట్రాన్ని ప్రగతివైపు నడిపించే నాయకుడివి 'ఛే!'

**ఇట్లు – ఐర్లాండ్ నుంచి ఒక ఓడకళాసి" అని ఉంది.**

## 'వెయ్యి మంది బాలకృష్ణలు వచ్చినా జూ.ఎన్టీఆర్‌ను ఏం చేయలేరు'

కృష్ణా జిల్లా: లోకేష్ కోసం జూనియర్ ఎన్టీఆర్‌ను సర్వనాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు తొలగింపుపై ఆయన స్పందిస్తూ.. వాళ్లది నీచాతినీచమైన బుద్ధి. వెయ్యిమంది బాలకృష్ణులు, చంద్రబాబులు వచ్చినా జూనియర్ ఎన్టీఆర్‌ను ఏం చేయలేరు. జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలు తొలగించినంత మాత్రాన ఏమీ చేయలేరు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన వారు ఎన్టీఆర్ వర్ధంతి చేస్తారా?" అంటూ కొడాలి నాని మండిపడ్డారు.

ఎన్టీఆర్ సమాధి సాక్షిగా నందమూరి కుటుంబంలో మరోసారి విభేదాలు బయటపడ్డాయి. ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలను తొలగించారు బాలకృష్ణ అనుచరులు. బాలకృష్ణ ఆదేశాల మేరకే ఫ్లెక్సీలు తొలగించినట్లు తెలుస్తోంది. బాలకృష్ణ వచ్చి వెళ్లిన మరుక్షణమే ఫ్లెక్సీలు తొలగించారు.



## అంబేద్కర్ విగ్రహంపై చంద్రబాబు రాజకీయం: మంత్రి మేరుగ



విజయవాడ: ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అంబేద్కర్ మహా శిల్పం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు గతంలో 100 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెడతానని పెట్టలేదన్నారు. అంబేద్కర్ స్మారక చిహ్నాన్ని సీఎం జగన్ ఏర్పాటు చేస్తే చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఎల్లో మీడియాలో పనులు పూర్తవ్వలేదంటూ తప్పుడు వార్తలు రాస్తున్నారని, ఎల్లో మీడియా, చంద్రబాబు ఇక్కడికి వస్తే పనులు చూపిస్తానన్నారు. రూ. 400 కోట్లు పెడితే ఎందుకంత ఖర్చు అని టీడీపీ నేతలు అవమానకరంగా మాట్లాడుతున్నారు. అంబేద్కర్ విగ్రహంపై చంద్రబాబు చేసిన రాజకీయాన్ని ప్రజల్లో ఎండగడతామని మంత్రి పేర్కొన్నారు. రేపు విజయవాడలో డా.బీఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరించనున్నారు. తొలుత ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో సామాజిక సమతా సంకల్ప సభకు హాజరు కానున్న సీఎం.. అనంతరం స్వరాజ్ మైదానంలో సామాజిక న్యాయ మహా శిల్పాన్ని ఆవిష్కరించనున్నారు.

# శ్రీలీల, సితార సందడంతా వారిదే

గుంటూరు కారం సినిమా సంక్రాంతి కానుకగా రిలీజ్ ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుంది. కమర్షియల్ జోనర్ లో సూపర్ స్టార్ ఖాతాలో మరో హిట్ బొమ్మగా మారేలా కనిపిస్తోంది. మిక్సడ్ టాక్ తో ఆరంభమైన సూపర్ స్టార్ మహేష్ వన్ మెన్ షోకి ఆడియన్స్ భాగా కనెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ఈ కారణంగా సాలిడ్ కలెక్షన్స్ ని అందుకుంటుంది. ఇదిలా ఉంటే ఈ మూవీ సక్సెస్ ని తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఇంట్లో సెలబ్రేట్ చేసుకున్నారు. దిల్ రాజు, నాగ వంశీ, మీనాక్షి చౌదరి, శ్రీలీలతో పాటు మహేష్ బాబు ఫ్యామిలీ అందరూ కూడా ఈ సెలబ్రేషన్స్ లో పాల్గొన్నారు. సరదాగా సంక్రాంతి వేడుకలు చేసుకొని మూవీ సక్సెస్ ని ఆశ్వాదించారు. ఇక ఈ ఏడాది శ్రీలీల ఖాతాలో గుంటూరు కారం సినిమాతో ఓ హిట్ పడబోతోందని తెలుస్తోంది. ఇక కమర్షియల్ హీరోయిన్ గా దూసుకుపోతున్న శ్రీలీల ఈ సినిమాలో తన డాన్స్ తో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసింది. ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబు శ్రీలీలతో



డాన్స్ చేయడం చాలా కష్టం అన్నాడంటే ఏ స్థాయిలో ఆమె డాన్స్ టాలెంట్ చూపించిందో అర్ధం చేసుకోవచ్చు. ఇక మహేష్ బాబు ఇంట్లో జరిగిన సెలబ్రేషన్స్ లో కూడా శ్రీలీల సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిచింది. అలాగే మహేష్ బాబు కూతురు సితార సందడి కూడా కనిపించింది. శ్రీలీల, సితార భాగా క్లోజ్ అయిపోయి ఈ పార్టీలో ఫుల్ గా సందడి చేశారు. అందరిలో జోష్ నింపారు. వీరిద్దరు ఫుల్ గా అల్లరి చేస్తూ కలిసి దిగిన ఫోటోలని సితార తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేశారు. అవి కాస్తా వైరల్ అయ్యాయి. అలాగే శ్రీలీల హైపర్ యాక్టివ్ గా ఉంటుంది. ఆమెకి ఇక సితార తోడైతే ఆ సందడి నెక్స్ట్ లెవల్ లో ఉండి ఉంటుందని సూపర్ స్టార్ అభిమానులు ఆ ఫోటోలపై కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి గుంటూరు కారం సక్సెస్ తో మహేష్ బాబు ఫ్యామిలీ సంక్రాంతి సంబరాలు తన ఫ్యామిలీతో పాటు మూవీ టీంతో కలిసి చేసుకున్నారని అర్ధమవుతోంది. ఇక ఈ స్థాయిలో సూపర్ స్టార్ మహేష్ బాబు ఇంట్లో సరదా సందడి మరో మూడేళ్ళ వరకు అభిమానులు చూడలేకపోవచ్చు. ప్రస్తుతం మహేష్ జక్కన్న సినిమాపై ఫోకస్ చేయబోతున్నారు. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ అయ్యి రిలీజ్ కావడానికి చాలా టైం పట్టేస్తుంది. అప్పుడు మహేష్ బాబు ఇక పాన్ ఇండియా స్టార్ గా మారిపోతాడు.

# సంక్రాంతి ట్రీట్.. చిరుత బ్యూటీ గ్లామర్ షో

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఫస్ట్ మూవీ చిరుతతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది నేహ శర్మ. ఆ మూవీలో పొగరు ఉన్న అమ్మాయిలా నేహ ఇచ్చిన ఎక్స్ ప్రెషన్స్, డైలాగ్స్ సినీ ప్రియులను ఆకట్టుకున్నాయి. ఈ మూవీ తర్వాత కమర్షియల్ హీరోయిన్ అవుతుందని అంతా భావించినా.. ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ఆ తర్వాత కాస్త తెలివిగా ఆలోచించి బాలీవుడ్ లో అడుగుపెట్టి ఇప్పటికి కూడా సందడి చేస్తోంది. మొదటి సినిమానే ఇమ్రాన్ హాస్మీకి జోడీగా నటించింది. తర్వాత వెనక్కి తిరిగి చూసుకునే ఛాన్స్ లేకుండా ఏడాదికి ఒక్క సినిమా అయినా చేస్తోంది. అలా బీటౌన్ లో సెటిల్ అయిపోయింది. మరోవైపు, సోషల్ మీడియాలోనూ నేహా శర్మ ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. రెగ్యులర్ గా కొత్త కొత్త ఫొటోలను ఇన్ స్టాలో షేర్ చేస్తుంటుంది. చిరుత సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన సమయంలో ఎంత అందంగా ఉందో ఇప్పటికి కూడా అదే అందం తో అట్రాక్ట్ చేస్తోంది. అటు నార్త్ తో పాటు ఇటు



సౌత్ లో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. మోడ్రన్ కాస్ట్యూమ్స్ లో అందాలు ఆరబోస్తూ కుర్రకారుకు మైకం తెప్పిస్తోంది. నేహా శర్మకు ఇన్ స్టాగ్రామ్ లో 20.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందంతో కనులవిందు చేసింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఫుల్ డిజైన్ట్ పింక్ కలర్ గాగ్రా చోలీలో ఫొటోలు దిగి పోస్ట్ చేసింది. కొంటెగా చూసస్తూ ఆకట్టుకుంటోంది. తన ఫ్యాన్స్ కు సంక్రాంతి విషెస్ చెబుతూ గ్లామర్ ట్రీట్ ఇచ్చింది. నడుము అందాలను చూపిస్తూ అందాలు ఆరోబోస్తోంది. ప్రస్తుతం ఆమె పిక్స్ వైరల్ మారాయి. సాధారణంగానే నేహా శర్మ చాలా అందంగా ఉంటుంది అనడంలో ఎలాంటి డౌట్ లేదు. అలాంటిది ట్రెడిషనల్ వేర్ లో మరింత అందంగా కనిపిస్తోందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందాన్ని సౌత్ ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యారు అని అంటున్నారు. నేహ అతి త్వరలోనే సౌత్ లో కూడా సినిమా లేదా సిరీస్ ద్వారా ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.





# విద్యా బాలన్ రెబలియన్ యాటిట్యూడ్




ట్రెడిషనల్ శారీలో ఎంత అందంగా కనిపిస్తుందే, మాస్ రెబలియన్ స్టైల్ లోను అంతకుమించి అని నిరూపించడం బాలన్ కే చెల్లింది. ఎన్టీఆర్ బయోపిక్ లో బసవతారకం పాత్రలో ఎంతో సాంప్రదాయబద్ధంగా కనిపించిన బాలన్, అందుకు పూర్తి భిన్నంగా 'డర్టీ పిక్చర్'లో సిల్క్ స్మితగా నటించి మెప్పించారు. తనలోని విలక్షణతకు అద్దంపట్టిన సినిమాలు అవి. నటిగా బాలన్ ఏ ఇతర కథానాయికతో పోల్చినా విలక్షణమైన కెరీర్ ని కలిగి ఉంది. ఇక నేటితరంతో పోటీపడుతూ ఫోటోషూట్లలోను బాలన్ పాల్గొంటున్నారు. తాజాగా ప్రఖ్యాత గ్లోబల్ స్పా మ్యాగజైన్ కవర్ పేజీ కోసం బాలన్ ఫోటోషూట్ అంతర్జాలాన్ని వేడెక్కించింది. బాలన్ ఫ్లోరల్ డిజైనర్ దుస్తుల్లో ఎంతో అందంగా కనిపించింది. ఇక ఫోటోషూట్ కోసం తన ఫోజ్ రెబలియన్ యాటిట్యూడ్ ఎలివేట్ అయిన తీరు షాకిస్తోంది. 2024 సంవత్సరానికి సంబంధించిన మా మొదటి కవర్ పై విద్యాబాలన్ రూపమిది. అభిప్రాయాలు ఘోషించే రాజ్యంలో... విద్య తన స్వంత సినీ కెరీర్ కి అనుగుణంగా కవాతు చేస్తూ ఎవరూ తాకలేనంత ఎత్తున ఉన్నారు. తన ప్రయాణంలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించడమే కాదు.. జీవితాన్ని ఉత్సాహంగా స్వీకరించడంలోను బాలన్ తన ప్రత్యేకతను చాటుకున్నారు... అని తెలిపారు.

**ఫేక్ ప్రొపగండా నమ్మొద్దు:** ఇటీవల విద్యాబాలన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని దురదృష్టకర వార్తల గురించి తన స్నేహితులు కుటుంబ సభ్యులను హెచ్చరించింది. గుర్తుతెలియని వ్యక్తి తనలా నటించడంపై బాలన్ తాను ఎదుర్కొంటున్న సమస్యను వెలుగులోకి తెచ్చింది. లక్షలాది మంది ప్రజలు తనను అనుసరిస్తున్న ఇన్‌స్టాగ్రామ్ వంటి పబ్లిక్ ప్లాట్ ఫారమ్ ద్వారా ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకురావడం బాధాకరం అని బాలన్ పేర్కొంది. అచ్చం తనలానే నటించే వ్యక్తి తన పేరుతో ఇన్ స్టా, వాట్సాప్ లలో ఉన్నారని ఇది నమ్మదగిన నకిలీగా మారిందని బాలన్ ఆవేదన వ్యక్తం చేసింది. తాను మెసేజ్ చేస్తున్నట్టు వారు రకరకాల మెసేజ్ లు పంపుతున్నారని కూడా కలతకు గురైంది. విద్యాబాలన్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన స్నేహితులు, కుటుంబ సభ్యులను హెచ్చరించింది. జనవరి 16న విద్యాబాలన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రస్తుతం తాను ఎదుర్కొంటున్న ఆందోళనకరమైన సమస్యను వెలుగులోకి తెచ్చింది. గుర్తుతెలియని వ్యక్తి వాట్సాప్ ద్వారా తనను అనుకరిస్తున్నాడని వెల్లడించింది. ఒక వ్యక్తి ఈ నంబర్‌ను ఉపయోగిస్తున్నాడు .. నా అని చెప్పుకునే వ్యక్తులకు చేరువయ్యాడు.. నా ఫోటోని వాట్సాప్ ప్రొఫైల్-డిపీగా ఉపయోగిస్తున్నాడు. దయచేసి ఈ వ్యక్తి నుండి ఎటువంటి కాల్‌లు లేదా సందేశాలను స్వీకరించవద్దు అని కోరింది. విద్యాబాలన్-ప్రతీక్ గాంధీ ప్రధాన పాత్రలు పోషించిన తదుపరి చిత్రం గురించి ఒక పెద్ద ప్రకటన కోసం వేచి ఉండాలని కూడా బాలన్ కోరింది.

# ఆ సంస్థ చేతికి ఎన్టీఆర్, బాలయ్య సినిమాలు






ఇండియాలో నంబర్ వన్ ఓటీటీగా పేరుగాంచిన నెట్ ఫ్లిక్స్ ఇప్పుడు టాలీవుడ్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది. గత కొద్ది కాలంగా స్టార్ హీరోల సినిమాల ఓటీటీ రైట్స్ విషయంలో ఎంతటి పోటీ ఉన్నా నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు ఆ రైట్స్ ని కొనుగోలు చేస్తూ వస్తోంది. అలా ఇప్పటికే సలార్, గుంటూరు కారం లాంటి పెద్ద సినిమాల ఓటీటీ రైట్స్ ని కైవసం చేసుకుంది. ఇక ఇప్పుడు మరో ఇద్దరు నందమూరి హీరోల రాబోయే సినిమాల ఓటీటీ రైట్స్ ని నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తున్న 'దేవర', నందమూరి బాలకృష్ణ %చీదీఖ%109 సినిమాల ఓటీటీ హక్కులను నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు కొనుగోలు చేసినట్లు సమాచారం. ఇదే విషయాన్ని నెట్ ఫ్లిక్స్ సంస్థ అధికారికంగా ప్రకటించింది." ఎన్టీఆర్ – కొరటాల శివల దేవర, నందమూరి బాలకృష్ణ ఆన్ గోయింగ్ ఫిల్మ్ '%NBK%109' సినిమాల డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను పొందినట్లు" ఈ మేరకు నెట్ ఫ్లిక్స్ ట్విట్టర్ వేదికగా వెల్లడించింది. ఎన్టీఆర్ దేవర పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ గా తెరకెక్కుతుంటే, '%చీదీఖ%109' తెలుగు రీజినల్ ఫిల్మ్ గా రూపొందుతోంది. ఈ రెండు సినిమాల ఓటీటీ రైట్స్ ని నెట్ ఫ్లిక్స్ సంస్థ ఫ్యాన్సీ రేటుకి సొంతం చేసుకున్నట్లు సమాచారం. వీటితోపాటు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ అప్ కమింగ్ మూవీ ఓటీటీ రైట్స్ ని కలిగి ఉన్నామని నెట్ ఫ్లిక్స్ ప్రకటించింది. అలాగే సిద్దు జొన్నలగడ్డ 'టిల్లు స్క్వేర్' ఓటీటీ రైట్స్ ని ఇప్పటికే కొనుగోలు చేసినట్లు పేర్కొంది. దీన్ని బట్టి నెట్ ఫ్లిక్స్ తెలుగు మార్కెట్ పై దృష్టి సారించడంలో మిగతా ఓటీటీ ప్లాట్ ఫామ్స్ కంటే కాస్త ముందుగానే ఉందనే విషయం స్పష్టమవుతుంది. ఇక ఎన్టీఆర్ దేవర విషయానికొస్తే.. హై వోల్టేజ్ యాక్షన్ రేవెంజ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదలవుతోంది. అందులో మొదటి భాగాన్ని ఏప్రిల్ 5న విడుదల చేస్తున్నారు. ఇక బాలయ్య '%NBK%109' ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. బాబి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని ఈ ఏడాది దసరాకి రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ మూవీస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# అందాల శ్రద్ధా క్యూట్ సెల్ఫీ అదుర్స్

సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమా తో తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ శ్రద్దా దాస్. ఈ అమ్మడు కెరీర్ ఆరంభించి చాలా కాలం అయ్యింది. ఇప్పటి వరకు కమర్షియల్ గా భారీ విజయాలను సొంతం చేసుకోవడంలో విఫలం అయ్యింది. అయినా కూడా ఇన్నాళ్లు కెరీర్ లో నిలకడగా రానిస్తూనే ఉంది. తెలుగు సినిమాలతో పాటు కన్నడ, తమిళ, హిందీ భాషల్లో కూడా సినిమాలు చేయడం ద్వారా ఇన్నాళ్లు అయినా కూడా కంటిన్యూ అవుతూనే ఉంది. ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా



అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. అందుకే ఈ అమ్మడికి ఆఫర్లు కంటిన్యూ అవుతున్నాయి. తాజాగా మరో అందాల ఫోటో షూట్ ని సోషల్ మీడియా ద్వారా శ్రద్దా పంచుకుంది. ఈసారి సెల్ఫీ అందాలను నెట్టింట షేర్ చేసిన శ్రద్దా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నడుము నాభి అందాలను చూపిస్తూ మిర్రర్ సెల్ఫీలో ఈ అమ్మడి అందాలను నెటిజన్స్ తెగ ఆస్వాదిస్తున్నారు. సాధారణంగా హీరోయిన్స్ ఇండస్ట్రీలో నెగ్గుకు రావాలి అంటూ ఏడాదికి కనీసం ఒకటి రెండు అయినా హిట్స్ ఉండాల్సిందే. కానీ శ్రద్దా కి ఆ హిట్స్ లేకుండానే ఇన్నాళ్లు కంటిన్యూ అవుతోంది. ముందు ముందు అయినా ఈ అమ్మడికి కమర్షియల్ గా గట్టి హిట్స్ దక్కేనా చూడాలి.

# సంక్రాంతి వేళ నిధి మెరుపులా!

అందానికి అందం.. వేడెక్కించే హొయలు నిధి అగర్వాల్ సొంతం. ఆరంభంలో మడికట్టినా! అటుపై అమ్మడిలో చాలా రకాల మార్పులొచ్చిన సంగతి తెలిసిందే. గ్లామర్ వరల్డ్ లో ఎలా ఫోకస్ అవ్వాలో! టెక్నిక్ పట్టుకుని ముందుకెళ్తుంది. చిట్టిపొట్టి దుస్తుల్లో...బికినీ అందాల్లో..స్కిన్ షోతో యువతని ఎలా ఆకర్షిం చాలో! పనిగట్టుకుని షో చేస్తుంది. తాజాగా బ్యూటీ మరో వెడెక్కించే ఫోటోతో అంతర్జాలంలోకి వచ్చేసింది ఇదిగో ఇక్కడిలా డిజైనర్ ఔట్ ఫిట్ లో అగ్గిరాజేస్తుంది. షోల్డర్ లెస్ డిజైన్ లో అమ్మడి అందాలకి ఫిదా అవ్వాల్సిందే. వైట్ కలర్ లో అమ్మడి స్కిన్ టోన్ మ్యాచ్ అయిపోయింది. జెబ్బల నుంచి చేతి మణికట్టు వరకూ ధరించిన డిజైన్ అమ్మడిని ఎంతో అందంగా హైలైట్ చేస్తుంది. చెవులకు పొడవైన రింగులు ధరిం చింది. అమ్మడు మ్యాకప్ అయిన విధానం..హెయిర్ స్టైల్ ప్రతీది నిధిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. మొత్తంగా అమ్మడు ముస్తాబైన విధానం చూపరులను ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ



ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. నిధి బ్యూటీపై పడే కామెంట్ల గురించైతే ఎప్పటిలాగే చెప్పాల్సిన పనిలేదు. ఇక నిధి అగర్వాల్ కెరీర్ సంగతి చూస్తే 'హరి హర వీరమల్లు' లాంటి క్రేజీ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. అమ్మడి టాలీవుడ్ ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది. సక్సస్ తో పాన్ ఇండియాలో ఐడెంటిటీ దక్కుతుందని ఆశపడుతుంది. ఒకే ఒక్క బ్లాక్ బస్టర్ అందుకుని సిసలైన లీగ్ లో అడుగు పెట్టాలని చూస్తోంది. కానీ తానెంత తొందరపడుతున్నా ఆ ప్రాజెక్ట్ అంతకంతకు ఆలస్యమవుతోన్న సంగతి తెలిసిందే. తనకన్నా వెనకొచ్చిన వారెంతో మంది లైమ్ లైట్ లోకి దూసుకుపోతున్నారు. కొత్త అవకాశాలతో బిజీ భామలుగా కనిపిస్తున్నారు. కానీ నిధి మాత్రం నత్తనకడనే సాగుతుంది. ఈ దశ నుంచి బయటకు రావాలని ఫేమస్ జ్యోతిష్యుడితో ప్రత్యేక పూజలు చేసిన సంగతి తెలిసిందే.



# రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నం : దావోస్‌లో సీఎం రేవంత్

రైతులకు కార్పొరేట్ తరహాలో లాభాలు రావాలన్నదే తన స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో 'ఆహార వ్యవస్థలు, స్థానిక చర్యలు' సదస్సు జరిగింది. ఇందులో రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. భారత్‌లో రైతుల ఆత్మహత్యలు అతిపెద్ద సమస్య అన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు రావు, ఆధునిక టెక్నాలజీ లేదన్నారు. రైతులకు సరైన లాభాలు రావడం లేదని.. తెలంగాణలో మాది రైతు ప్రభుత్వమని చెప్పారు. రైతు భరోసా ద్వారా నేరుగా పెట్టుబడి సాయం అమలు చేస్తున్నామన్నారు. రైతులకు కార్పొరేట్ తరహా లాభాలు రావాలనేదే నా స్వప్నమని.. లాభాలు వస్తే రైతు ఆత్మహత్యలు 99శాతం ఉండవన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు అవసరమని, ఎంతో సాయం చేస్తున్న రైతులకు ప్రపంచం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు స్థిరమైన మోడల్‌ను రూపొందించాల్సిన అవసరం ఉందని.. రైతులు ఎప్పుడూ ప్రపంచానికి సహాయం చేస్తూనే ఉన్నారని.. ఇప్పుడు ప్రపంచం రైతులకు అండగా నిలువాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

# సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనిని పరామర్శించిన మంత్రులు





హైదరాబాద్: గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలన్నారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన తమ్మినేని ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. వీరభద్రం చికిత్సకు స్పందిస్తున్నారని, మౌఖికంగా ఇచ్చే సూచనలను అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. నిపుణులతో కూడిన ప్రత్యేక వైద్య బృందం 24 గంటలపాటు ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తోందని చెప్పారు.

# ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు: కేటీఆర్




హైదరాబాద్: ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్. ఎన్నికల ముందు అదానీ దొంగ అని విమర్శించిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక దావోస్ సాక్షిగా అదానీతో అలయ్-బలయ్ చేసుకున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ- అదానీ ఒకటేనని రాహుల్ అంటున్నారని.. మొన్న రేవంత్ కూడా అదానీ-మోదీ ఒకటేనని విమర్శించారని గుర్తు చేశారు. ఢిల్లీలో అదానీతో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం అదానీతో కలిసి ఎందుకు పనిచేస్తున్నారో చెప్పాలని రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. సభకు మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, వీ శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అవకాశవాదం, దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ 420 హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేయాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీ ఆదేశాల మేరకు అదానీతో రేవంత్‌రెడ్డి కలిసి పని చేస్తున్నారని ఆరోపించారు.

రూ. 2లక్షల రుణమాఫీ ఒకే విడతలో చేస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. ఇప్పుడు రుణమాఫీ దశలవారీగా చేస్తామని వ్యవసాయ మంత్రి అంటున్నారని గుర్తు చేశారు. ఎరువుల కోసం రైతులు లైన్‌లో నిలబడే పరిస్థితులు మళ్లీ వచ్చాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు కాదు.. ఆస్తులు సృష్టించిందన్నారు. బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణను కాంగ్రెస్‌కు అప్పగించామన్నారు.

# కాంగ్రెస్‌లో కష్టపడిన వారికి గుర్తింపు: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులుగా కాంగ్రెస్ నుంచి మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు దక్కుతుందని చెప్పారు. అందుకు మహేశ్‌గౌడ్, బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అవకాశం రావడమే ఉదాహరణ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతాయని భావిస్తున్నట్లు చెప్పారు. సర్పంచ్‌ల బిల్లులు ఆపిందే గత భారాస ప్రభుత్వమని.. ఇప్పుడు వారి తరఫున పోరాడుతామని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# హడావిడిగా రామ్ లల్లా ప్రతిష్ఠాపన, రేణుకా చౌదరి విసుర్లు

ఖమ్మం: అయోధ్య రాముడిని బీజేపీ ఎన్నికల అస్త్రంగా మార్చుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి సంచలన ఆరోపణలు చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని వివరించారు. హడావిడిగా 22వ తేదీన రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నారని మండిపడ్డారు. దీనిని శంకరాచార్యులు, మఠాధిపతులు వ్యతిరేకించారని తెలిపారు.

తమ స్వార్థం కోసం హిందూ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం నాడు రేణుకా చౌదరి మీడియాతో మాట్లాడారు. హిందువు ఎలా ఉండాలో బీజేపీ నేతలు చెబితే నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదని రేణుకా చౌదరి అన్నారు. శ్రీరాముడిని దర్శించుకోవడానికి బీజేపీ నేతల అనుమతి అవసరం లేదన్నారు. రాముడి దర్శనం కోసం ఆహ్వానం ఉంటే చాలు అని చెప్పడానికి బీజేపీ నేతలకు ఏ అర్హత ఉందని రేణుకా చౌదరి ప్రశ్నించారు. ఎప్పుడు కావాలంటే అప్పుడు శ్రీరాముడిని దర్శించుకుంటామని తెలిపారు. రాముడు చూపిన బాటలో నడుస్తున్నామని వివరించారు. జనవరి 22వ తేదీన ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టేందుకు గల కారణాన్ని రేణుకా చౌదరి వివరించారు. 22 తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుందని తెలిపారు. అంతకుముందు ప్రాణ ప్రతిష్ఠ చేయడంతో ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. ఈ సారి ఎన్నికలకు రాముడిని అస్త్రంగా వాడుకోవాలని బీజేపీ అనుకుంటుందని పేర్కొన్నారు. వారి ఆటలు ఇక సాగవని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని తెలిపారు.




# మహిళలకు ఉచిత ప్రయాణంపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిన సంగతి తెలిసిందే. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణ వసతి కల్పించడం వివక్ష కిందకే వస్తుందని నాగోల్‌కి చెందిన ప్రైవేట్ ఉద్యోగి పిటిషన్ వేశారు. కేంద్ర చట్టాల ద్వారా ఏర్పాటైన ఆర్టీసీలో ఉచిత పథకంపై అధికారం రాష్ట్రానికి లేదని.. జీవో 47 రద్దు చేయాలని పిటిషనర్ పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని నిలిపివేస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని న్యాయస్థానాకి పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడంతో ఆర్టీసీ బస్సులు మహిళలతో కిటకిటలాడుతున్నాయి. రద్దీ ఎక్కువగా ఉండడంతో సీట్ల కోసం గొడవలు కూడా జరుగుతున్నాయి. పురుషులకు సీట్లు కూడా దొరకని పరిస్థితి ఉంది. మహిళల రద్దీ కారణంగా టికెట్లు కొనుగోలు చేసి వెళ్లే పురుష ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పిటిషనర్ పేర్కొన్నారు.

# బండి సంజయ్ కౌంటర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ట్వీట్...




హైదరాబాద్: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్‌పై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ట్వీట్ చేశారు. అలాగే సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ రాసారు. దీనిపై మంత్రి ట్వీట్... "మీ మొసలి కన్నీరు ఆపి.. ముందు మీ బాధ్యత నెరవేర్చి చేనేత కార్మికుల భారాన్ని తగ్గించాలి.. చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని కేంద్రంతో రద్దు చేయించాలి.. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చేనేత బోర్డును పునరుద్ధరించాలి.. చేనేత కార్మికుల భీమాను, రాయితీలను తిరిగి ప్రారంభించాలి.. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి..

మల్లా ఆడలేక పాత గజ్జెలు అంటే ఎలా?.. ఎవరి సలహాలు.. అవసరం లేకుండా.. నరులకు నాగరికత నేర్పిన చేనేతను ఆదుకుని తీరుతాం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. **బండి సంజయ్ కౌంటర్..** అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనడం మంచి పద్ధతి కాదని, అక్షింతలు అంటే ఎమిటో మీ కుటుంబ సభ్యులను అడగాలని, వాటి ప్రాముఖ్యత గురించి తెలియకుండా మాట్లాడవద్దన్నారు. రామ మందిర ప్రాణ ప్రతిష్ఠని రాజకీయం చేయొద్దన్నారు. అక్షింతలను రేషన్ బియ్యం అనే వారికి వాటి ప్రాముఖ్యత, పవిత్రత తెలియదన్నారు. అక్షింతల గురించి కామెంట్లు చేస్తే వారి ఇంట్లో వాళ్ళు అక్షింతలు వేస్తారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# పొన్నం ప్రభాకర్‌కు బండి సంజయ్ కౌంటర్

కరీంనగర్: పొన్నం ప్రభాకర్‌కు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనడం మంచి పద్ధతి కాదని, అక్షింతలు అంటే ఏమిటో కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవాలన్నారు. అక్షింతల ప్రాముఖ్యత గురించి తెలియకుండా మాట్లాడవద్దని సూచించారు. రామ మందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని రాజకీయం చేయొద్దని కోరారు. గురువారం కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల చిరకాల వాంఛ ఈ నెల 22వ తేదీన నెరవేరబోతోందని హర్షం వ్యక్తం చేశారు. హిందూ బంధువుల సహకారంతో దివ్యమైన, భవ్యమైన రామాలయ నిర్మాణం పూర్తయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు దేశంలోని ఆలయాలను శుద్ధి చేస్తున్నామని, అక్షింతల కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని చెప్పారు.




అక్షింతలు, రేషన్ బియ్యం అనే వారికి వాటి ప్రాముఖ్యత, పవిత్రత తెలియదన్నారు. అక్షింతల గురించి కామెంట్లు చేస్తే వారి ఇంట్లో వాళ్లు అక్షింతలు వేస్తారని బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# వింగ్స్ ఇండియా కార్యక్రమానికి ఆతిథ్యమివ్వడం సంతోషకరం: మంత్రి కోమటిరెడ్డి




హైదరాబాద్: అంతర్జాతీయ విమానాల ప్రదర్శనకు హైదరాబాద్ మరోసారి వేదిక కానుంది. బేగంపేట్ ఎయిర్‌పోర్టులో 'ఇంటర్నేషనల్ వింగ్స్ ఇండియా ఎయిర్ షో' పేరిట గురువారం భారీ ప్రదర్శన ప్రారంభం కానుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ సహకారంతో ఫిక్కి ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను చేపట్టబోతున్నారు. దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరవనున్నారు. 'వింగ్స్ ఇండియా' కార్యక్రమం ప్రారంభమవనున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. వింగ్స్ ఇండియా కార్యక్రమానికి హైదరాబాద్ నగరం ఆతిథ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ దేశంలోనే ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. హైదరాబాద్ నుంచి యూఎస్‌ఏకు నేరుగా వారంలో మూడు సార్లు విమానం వేయాలని జ్యోతిరాదిత్య సింధియాను కోరామన్నారు. ఎయిర్ అంబులెన్స్‌లు ఎక్కువగా హైదరాబాద్‌కు వస్తున్నాయని, డ్రోన్ పైలెట్లకు ఎక్కువగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, అత్యవసరాలకు, శాంతిభద్రతల కోసం డ్రోన్లు వినియోగిస్తున్నామని, రాష్ట్రంలో సులభతర వాణిజ్య విధానం ఉందని, ఏరో స్పేస్ పెట్టుబడులకు హైదరాబాద్ ఎంతో అనుకూలంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కాగా గురువారం నుంచి హైద్రాబాద్ మహానగరంలో 'ఇంటర్నేషనల్ వింగ్స్ ఇండియా ఎయిర్ షో' మొదలుకానుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్‌కు దేశ విదేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విమానం బోయింగ్ 777-9 తో పాటు అనేక విమానాలను ఇక్కడ ప్రదర్శించనున్నారు. ఈనెల 21వ తేదీ వరకు జరిగే ఈవెంట్‌లో దేశ విదేశాలకు చెందిన ఏరోప్లేన్స్ కనువిందు చేస్తాయి. ఈ ప్రదర్శనలో 106 దేశాల నుంచి సుమారు 1500 మంది ప్రతినిధులు హాజరవుతారు.

ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వింగ్స్ ఇండియా కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# ఈడీ విచారణకు హాజరైన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్



హైదరాబాద్: చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. విశాక ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీస్ లావాదేవీల వ్యవహారంలో ఈడీ విచారణకు హాజరయ్యారు. రూ. 8కోట్ల బ్యాంకు లావాదేవీలపై గతంలో తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఎన్నికల సమయంలో విశాక ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ మధ్య జరిగిన రూ.100 కోట్ల లావాదేవీల వ్యవహారంలో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. దీనిపై ఇవాళ వివేక్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్‌లో విశాక సంస్థల్లో ఈడీ అధికారులు సోదాలు చేశారు. విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ బోగస్ సంస్థ అని గుర్తించి, రూ.కోట్ల విలువైన ఆస్తులకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : VISHWANATH V, Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com